జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 38 | విశాఖపట్నం, అక్టోబరు 21 బుధవారం 2020 | 8 పేజీలు | వెల : 5.00

### ఆ కుటుంబాలకు...

## వెంటనే రూ.5 లక్షల పరిహారం

### జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం జగన్ స్పందన కార్యక్రమం

### క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

అమరావతి,అక్టోబర్ 20, ప్రజాపాలన : వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు వెంటనే రూ.5 లక్షల పరిహారం అందించాలని అధికారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. పంట నష్టం అంచనాలను అక్టోబర్ 31లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. వరద ముంపు ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులు వేగంగా జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలు, కోవిడ్, వార్డు సెక్రటేరియట్స్ తనిఖీలు, నాడు-నేడు తదితర అంశాలపై మంగళవారం ఆయన జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, తానేటి వనిత, సీఎస్ నీలం సాహ్ని, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధికారులకు సీఎం జగన్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కలెక్టర్లు మానవతా ధృక్పదంతో పనిచేస్తూ.. కూలిన ఇళ్లు ఎక్కడ ఉన్నాయో గుర్తించి వెంటనే వారికి సహాయం అందించాలన్నారు. చనిపోయిన కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అక్టోబర్ 31లోగా పంట నష్టానికి సంబంధించి అంచనాలు పూర్తి చేయాలని ఆదేశించారు. బడ్జెట్ ప్రతిపాదనలు కూడా 31లోగా పూర్తి చేయాలని సూచించారు. కరెంట్ పునరుద్ధరణను వేగంగా చేపట్టినందుకు కలెక్టర్లను సీఎం జగన్ అభినందించారు. ఈ నెల 27న రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వెల్లడించారు.



సీఎం జగన్ ఇంకా ఎమన్నారంటే..

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఒక సీజన్ ఇన్‌పుట్ సబ్సిడీని అదే సీజన్‌లో ఇస్తున్నాం. ఈ ఏడాది ఖరీఫ్ ఇన్‌పుట్ సబ్సిడీని వైయస్సార్ రైతు భరోసా రెండో విడత చెల్లింపులతో పాటు ఇవ్వబోతున్నాం.

మిగతా 2లో..

### ఇది పండుగల వేళ..

## జాగ్రత్తలు తప్పనిసరి:మోదీ

న్యూఢిల్లీ,అక్టోబర్ 20, ప్రజాపాలన : కోవిడ్-19 మహమ్మారి పట్ల దేశ ప్రజలంతా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దేశంలో అష్ట దిగ్బంధనం (లాక్‌డౌన్) ఆంక్షలు ముగిసినప్పటికీ, కరోనా వైరస్ కథ ముగిసిపోలేదని చెప్పారు. ఈ సమయంలో టెస్టింగ్ మాత్రమే అతి పెద్ద, శక్తిమంతమైన ఆయుధమని చెప్పారు.

కరోనా వైరస్‌పై యుద్ధం కర్ఫ్యూతో మొదలైందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ మహమ్మారిపై పోరాటంలో ప్రజలు గొప్ప విజయం సాధించారని చెప్పారు. వ్యాక్సిన్ వచ్చే వరకు మన పోరాటం బలహీనపడకూడదని ప్రజలను హెచ్చరించారు. అభివృద్ధి చెందిన దేశాల కన్నా మనం చాలా మెరుగైన స్థితిలో ఉన్నామని చెప్పారు. అమెరికాలో కానీ, యూరోపియన్ దేశాల్లో కానీ కరోనా కేసులు మొదట్లో తగ్గినప్పటికీ, ఇప్పుడు అకస్మాత్తుగా



పెరగడం ప్రారంభమైందని తెలిపారు. మనలో చాలా మంది మన బాధ్యతలను నెరవేర్చడం కోసం మన ఇళ్ళ నుంచి బయటకు వస్తున్నామని, జీవితాన్ని వేగవంతం చేయడానికి ప్రయత్నిస్తున్నామని, ఈ సమయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. పండుగల సీజన్ మార్కెట్లకు నెమ్మదిగా తిరిగి వస్తోందన్నారు. ఆర్థిక వ్యవస్థ నెమ్మదిగా కోలుకుంటోందని, వ్యాక్సిన్ పరిశోధన అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లో ఉందని తెలిపారు.

## 'కమల్ నాథ్ వ్యాఖ్యలను సమర్థించను':రాహుల్

వయనాడ్,అక్టోబర్ 20, ప్రజాపాలన :మధ్యప్రదేశ్ మంత్రి, ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఇమర్తి దేవిపై కాంగ్రెస్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్ నాథ్ చేసిన ఐటెం వ్యాఖ్యలపై ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ మంగళవారం స్పందించారు. ఉప ఎన్నికలకు ముందు కమల్ నాథ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపాయి. 'కమల్‌నాథ్ జీ మా పార్టీ వ్యక్తే అయినా ఆయన వాడిన పదజాలాన్ని తాను సహించనని, దాన్ని ప్రశంసించలేమ'ని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఆయన ఎవరైనా కమల్ నాథ్ వ్యాఖ్యలు దురదృష్టకరమని అన్నారు. చదవండి : 'సర్కార్ వారి దౌర్జన్యం'దాబ్రాలో ఆదివారం ఉప ఎన్నికల ప్రచారం సందర్భంగా కమల్ నాథ్ మాట్లాడుతూ ఇమర్తి దేవిని ఉద్దేశించి ఐటెం అని వ్యాఖ్యానించడం దుమారం రేపింది. కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ రాజే సాధారణ వ్యక్తి కాగా తన ప్రత్యర్థి మాత్రం ఓ ఐటెం అని కమల్ నాథ్ వ్యాఖ్యానించారు. కమల్ నాథ్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ చౌహాన్ సోమవారం మౌన దీక్ష చేపట్టారు. ఇక తన వ్యాఖ్యలపై



వివాదం నెలకొనడంతో కమల్ నాథ్ వివరణ ఇచ్చారు. తాను ఎవరినీ అవమానించలేదని, పేరు గుర్తుకురాకపోవడంతో తన చేతిలో ఉన్న జాబితాలో ఉన్న విధంగా ఐటెం నెంబర్ వన్, టూ అని చదివానని, ఇది అవమానించడమా అని ప్రశ్నించారు.

## నవంబర్ 2 నుంచి స్కూళ్లు పునఃప్రారంభం

అమరావతి,అక్టోబర్ 20, ప్రజాపాలన : ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా మహమ్మారి నేపథ్యంలో మూతపడిన స్కూళ్ల రీ-ఓపెనింగ్‌కు ఏపీ విద్యాశాఖ ముహూర్తం ఫిక్స్ చేసింది. ఇవాళ విద్యాశాఖ ఉన్నతాధికారులతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. నిశితంగా అన్ని విషయాలపై చర్చించిన అనంతరం స్కూళ్లు పున:ప్రారంభించాలని సీఎం నిర్ణయించారు. నవంబర్-02 నుంచి రాష్ట్రంలో స్కూళ్లు పున:ప్రారంభం కానున్నాయని జగన్ తెలిపారు. ఒక్క పూట మాత్రమే స్కూళ్లు ఉంటాయని సీఎం తెలిపారు. ఒంటిపూట బడులతో పాటు మధ్యాహ్న భోజన పథకం కూడా అమలవుతుందన్నారు. స్కూళ్లు మధ్యాహ్నం వరకు మాత్రమే పనిచేస్తాయని.. మధ్యాహ్నం భోజనం పెట్టి విద్యార్థులను ఇంటికి పంపిస్తారని జగన్ చెప్పారు.రెండురోజులకు ఒకసారి తరగతులు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. 1,3,5,7 తరగతుల విద్యార్థులకు ఒక రోజు మాత్రమే క్లాసులు జరగనున్నాయి. 2,4,6,8 తరగతులకు మరో రోజు క్లాసులు జరగనున్నాయి. విద్యార్థుల సంఖ్య 750కి పైగా ఉంటే మూడ్రోజులకోసారి తరగతులు నిర్వహిస్తామని విద్యాశాఖ ఓ



ప్రకటనలో స్పష్టం చేసింది. తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపకపోతే ఆన్?లైన్ క్లాసులు నిర్వహించాలని.. పాఠశాలల వేళలపై పరిస్థితిని బట్టి డిసెంబర్?లో నిర్ణయం తీసుకుంటామని సీఎం జగన్ తెలిపారు. నవంబర్ వరకు ఇలా అమలువుతుందని పరిస్థితిని బట్టి డిసెంబర్‌లో నిర్ణయం తీసుకుంటామని జగన్ తెలిపారు.

## ప్రతి రైతుకు బోరు అని.. మెలిక పెట్టారు:దేవినేని ఉమ



అమరావతి,అక్టోబర్ 20, ప్రజాపాలన : ప్రతి రైతుకు బోరు అని పథకంలో చెప్పి.. ఒకసారి వేస్తే ఉచితం లేదని మెలిక పెట్టారని మాజీ మంత్రి దేవినేని ఉమ ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. మరి బోరు ఫెయిల్ అయితే రైతు ఏం చేయాలని ప్రశ్నించారు. బోరు ఎండిన రైతులు వ్యవసాయానికి దూరం కావాల్సిందేనా అని మండిపడ్డారు. "ప్రతి రైతుకు బోరు అని పథకంలో చెప్పి.. ఒకసారి వేస్తే ఉచితం లేదని మెలిక పెట్టారు. బోరు ఫెయిల్ అయితే రైతు ఏం చేయాలి? బోరు ఎండిన రైతులు వ్యవసాయానికి దూరం కావాల్సిందేనా? అర్హత ఉన్న 1,100 గ్రామాలను ఎందుకు విస్మరించారు? మీ హయాంలో రైతులకు జలకళ తప్పిన మాట వాస్తవం కాదా? జగన్ చెప్పాలి" అంటూ దేవినేని ట్విట్టర్‌లో ప్రశ్నించారు.



## ఆ కుటుంబాలకు...

# వెంటనే రూ.5 లక్షల పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

జూన్, జూలై, ఆగస్టుతో పాటు, సెప్టెంబరు నెల ఇన్‌పుట్ ఏ నిర్మాణంలో అయినా నాణ్యతకు సబ్సిడీని ఈనెల 27న ఇస్తున్నాం. ఖరీఫ్ పంటలకు సంబంధించి రూ.113 కోట్లు, ఉద్యాన పంటలకు సంబంధించి మరో రూ.32 కోట్లు. మొత్తం రూ.145 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని రైతులకు చెల్లించబోతున్నాం. అక్టోబరు నెలకు సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీపై నవంబరు 15లోగా నివేదిక ఇవ్వాలి. అటవీ భూముల పట్టాలు (ఆర్ఓఎఫ్ఆర్) ఇచ్చిన గిరిజనులకు కూడా వైయస్సార్ రైతు భరోసా కింద ఈనెల 27న రూ.11,500 చొప్పున ఇవ్వబోతున్నాం.

(చదవండి : సీఎం జగన్‌ను కలిసిన దివ్య తల్లిదండ్రులు)

కరోనా పాజిటివిటి రేటు బాగా తగ్గింది

రాష్ట్రంలో ఇప్పుడు రోజూ దాదాపు 70 వేల పరీక్షలు చేస్తున్నాము, మరోవైపు పాజిటివిటీ రేటు కూడా గణనీయంగా తగ్గింది. నిన్న (19వ తేదీ) పాజిటివిటీ రేటు 4.76 శాతం మాత్రమే. ఇదే గత వారంలో 5.5 శాతంగా నమోదైంది. ప్రతి 10 లక్షల మందిలో 1,33,474 మందికి వైద్య పరీక్షలు చేస్తూ, దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నాం. రికవరీ రేటు 94.5 శాతం కూడా రాష్ట్రమే తొలి స్థానంలో ఉంది.

జాగ్రత్త పడాలి

కోవిడ్ తగ్గిన తర్వాత కూడా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. దేశానికి సంబంధించిన సర్వే చూస్తే, కోవిడ్ వచ్చి తగ్గిన తర్వాత కూడా ఒక 10 శాతం కేసుల్లో మళ్లీ కొత్తగా అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. కిడ్నీ, బ్రెయిన్, చెవుడు వంటి పలు సమస్యలు వస్తున్నాయి. కోవిడ్ తగ్గిన తర్వాత కూడా కనీసం 6 వారాల నుంచి 8 వారాల పాటు రోగులు జాగ్రత్తగా ఉండాలన్న దానిపై ప్రజలకు అవగాహన కల్పించాలి.వారికి ఓరియెంటేషన్ నిర్వహించాలి.పోస్టు కోవిడ్ అనారోగ్య సమస్యలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చాము.

ఆ మేరకు ఇప్పటికే వైద్య ఆరోగ్య శాఖకు ఆదేశాలు జారీ చేశాము. 104 నంబరుపై ప్రజల్లో ఇంకా అవగాహన పెరగాలి. ఆ నెంబరుకు ఫోన్ చేస్తే 30 నిమిషాల్లో బెడ్ కేటాయించాలి.దాదాపు 200కు పైగా ఉన్న కోవిడ్ ఆస్పత్రుల్లో ఆహార నాణ్యత, శానిటేషన్, వైద్య సదుపాయాలు, వైద్యుల అందుబాటు ఎలా ఉంది?. ఈ 4 అంశాలపై కోవిడ్ ఆస్పత్రుల్లో డ్రైవ్ కంటిన్యూ కావాలి.

హెల్ప్ డెస్కులు– సేవలు:

ప్రతి ఆస్పత్రిలో హెల్ప్ డెస్కులు ఉండేలా చూడాలి. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల్లో తప్పనిసరిగా హెల్ప్ డెస్కులు ఉండాలి, వచ్చే 15 రోజుల్లో ఆ ఏర్పాట్లు జరిగి తీరాలి.ప్రతి హెల్ప్ డెస్క్ వెనక పోస్టర్ కూడా పూర్తి వివరాలతో ఉండాలి. ఆ డెస్కులో ఇద్దరు ఆరోగ్యమిత్రలు ఉండాలి. ఆ విధంగా రోజంతా ఆరోగ్యమిత్రలు సేవలందించాలి. ప్రతి ఆస్పత్రిలో హెల్ప్ డెస్కులను గమనించేలా సీసీ కెమెరాలు ఉండాలి, వాటిని జేసీలు పర్యవేక్షించాలి. ప్రతి ఆరోగ్య శ్రీ ఆస్పత్రి (ప్రభుత్వ, ప్రైవేటు)లో సీసీ కెమెరాలు ఉండి తీరాలి. ఆ హెల్ప్ డెస్కులలో కేవలం కూర్చోవడమే కాకుండా, ఆరోగ్యమిత్రలు ఏం చేయాలన్న దానిపై ఒక నిర్దిష్ట ఎస్ఓపీ ఖరారు చేయండి. తను ఎందుకు కూర్చున్నాడు? తాను ఏం చేయాలి? తనపై సీసీ కెమెరా నిఘా ఎందుకు ఉంది? తాను రోగులకు ఏ రకంగా సహాయం చేయాలి? అన్న దానిపై ఆరోగ్యమిత్రలకు స్పష్టమైన అవగాహన ఉండాలి. రోగుల నుంచి కానీ, ఆస్పత్రి నుంచి కానీ ఆరోగ్యమిత్రలు లంచం ఆశించకుండా చూడాలి. ఎవరైనా లంచం అడిగితే, ఎవరికి ఫిర్యాదు చేయాలో, ఆ నెంబర్‌ను పోస్టర్ ద్వారా ప్రదర్శించాలి. మనం ఒక రోగిగా ఆస్పత్రికి వెళ్తే, ఏ సహాయ, సహకారాలు కోరుకుంటామో, అవన్నీ ఆరోగ్యమిత్రలు చేయాలి.

ఆ మేరకు ఎస్ఓపీ ఖరారు చేయాలి. ప్రతి ఆరోగ్యమిత్ర ప్రతి రోజూ జిల్లా వైద్యాధికారికి 4 అంశాలపూ నివేదిక ఇవ్వాలి. ఆస్పత్రిలో వైద్య సదుపాయాలు, వైద్యుల అందుబాటు, మందుల అందుబాటు. వైద్య సేవలపై ఆరోగ్యమిత్రలు రోజూ నివేదిక ఇవ్వాలి. ఆ విధంగా ఆరోగ్యశ్రీ ఆస్పత్రిలో సేవలందేలా చూడడం కలెక్టర్లు, జేసీలు, ఆరోగ్య శాఖ కార్యదర్శి బాధ్యత.

స్పెషల్ డ్రైవ్:

కోవిడ్ నేపథ్యంలో వచ్చే 10 రోజులు డ్రైవ్ చేపట్టాలి.

కోవిడ్ వస్తే ఏం చేయాలన్న దానిపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలి. 104 నెంబర్. తప్పనిసరిగా మాస్కులు ధరించడం, సామాజిక దూరం పాటించడం, చేతులు తరుచూ శుభ్రంగా కడుక్కోవడం.

ఈ నాలుగింటిపై స్కూళ్లు తెరిచిన తర్వాత పిల్లలకు ఓరియెంటేషన్ చేయాలి. పిల్లలకు ఆ అవగాహన చాలా అవసరం.

రెండు రోజులకు ఒకసారి తరగతులు:

నవంబరు 2న స్కూళ్లు తెరుస్తారు

1, 3, 5, 7 తరగతులు ఒక రోజు. 2,4, 6, 8 తరగతులు మరోరోజు నిర్వహిస్తారు.

ఒక వేళ విద్యార్థుల సంఖ్య 750కి పైగా ఉంటే మూడు రోజులకు ఒకసారి తరగతులు నిర్వహిస్తారు.

అదే విధంగా స్కూళ్లు కేవలం మధ్యాహ్నం వరకు మాత్రమే పని చేస్తాయి. భోజనం పెట్టి విద్యార్థులను ఇంటికి పంపిస్తారు.

నవంబరు నెలలో ఇది అమలవుతుంది.

డిసెంబరులో పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

ఒక వేళ తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపకపోతే, వారి కోసం ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలి.

సీజనల్ వ్యాధులు:

వర్షాలు, వరదలు తగ్గిన తర్వాత అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. కాబట్టి శానిటేషన్, పరిశుభ్రమైన నీరుపై దృష్టి పెట్టాలి.

అవసరమైన అన్ని మందులు.. పాముకాటుకు విరుగుడు ఇంజెక్షన్, కుక్క కరిస్తే ఇచ్చే ఇంజెక్షన్లు కూడా ఉండాలి.

అన్ని మందులు డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలు కలిగి ఉండాలి.

అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి.

జేసీలు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం కూడా వేగంగా జరగాలి.

వైద్య కళాశాలలు:

కొత్తగా ఏర్పాటు చేస్తున్న వైద్య కళాశాలలకు (అదోని, పిడుగురాళ్ల) ఇంకా భూసేకరణ జరగాల్సి ఉంది.

అలాగే పాత వైద్య కళాశాలలకు సంబంధించి కాకినాడ, ఒంగోలు, అనంతపురంలో భూసేకరణ లేదా భూమి అప్పగింత సమస్యలు ఉన్నాయి. వాటిని కలెక్టర్లు వెంటనే పరిష్కరించాలి. ఇస్తాము.

# అడ్డగోలు నియామకాలు రద్దు చేయండి

## అంబెడ్కర్ రాజనీతి మూవ్మెంట్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ ముచ్చుకోట సురేష్ బాబు

**హైదరాబాదు, అక్టోబర్ 20, ప్రజాపాలన :** ఎంతో ఆర్భాటంగా 56 బిసి చైర్మన్లు డైరెక్టర్ల నియమించిన రాష్ట్ర ప్రభుత్వము వీరి నియామకానికి తీసుకున్న శ్రద్ధ చూస్తుంటే బిసి కుల ప్రతినిధులు, బిసి నాయకులు ఆశ్చర్య పోయే అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. 139 కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటుచేశారు, గ్రామ మండల స్థాయిలోహా ప్రాతినిధ్యం లేని కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు, ప్రతి కార్పొరేషన్ కు ఒక చైర్మన్ మరియు 12 డైరెక్టర్ పోస్టులు అంటే అందరు రాజకీయ నిరుద్యోగులు మురిసిపోయారు. మా కులాలకు నామినేటెడ్ పోస్టుల్లో, పాలసీల్లో , అడ్వైసర్ , ఇన్చార్జి పోస్టులు, విద్య, ప్రాజెక్టులు , స్కిల్ డెవలప్మెంట్ , టి టి డి పోస్టులలో అన్యాయం జరిగింది. కనీసం మా కులానికి ప్రతినిధి అవుతున్నాను అనే భ్రమల్లో బ్రతికి శ్రీకాకుళం నుండి అనంతపురము వరకు కోవిడ్ నిబంధనలు ఉల్లంఘించి పోటీపడి గౌరవ ముఖ్యమంత్రిగారికి విజయ సాయి రెడ్డికి, సుబ్బారెడ్డికి , సజ్జల రామకృష్ణ రెడ్డికి , వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికిహాపాలా భిషేకం, తేనాభిషేకం చేశారు. చైర్మన్, డైరెక్టర్ పోస్టులకు ప్రజా స్వామ్య పద్ధతిలో నోటిఫికేషన్ ఇవ్వక తమ దగ్గర పనిచేసే వారిని చైర్మన్లు గా నియమించారు ఇక డైరెక్టరు పోస్టులకైతే పూర్తిగా ఎవరికి పడితే వారికి ఇచ్చారు. స్క్రూటినీ చేసిన కమిటీలో ఒక్క బిసి మంత్రి లేదు, ఒక్క బిసి నాయకుడు లేదు. అరె కటిక కులానికి చైర్మన్ గా వేరే కులస్తుడను నియమించారు.

వీరి ఏ సామజిక వర్గము, వీరు ఆ కులానికి చెందిన వార కాదా అని వారి కుల ధ్రువీకరణ పత్రాలను పారశీలించలేదు. మేము అనుకున్న వాళ్లను చైర్మన్లు డైరెక్టర్లుగా నియమిస్తున్నాము రెడ్లు నియమిస్తారు బిసి మంత్రులు పేర్లు ప్రకటిస్తారు. పేర్లు ప్రకటించిన బిసి మంత్రులు ఎవరైనా చెప్పగలరా నేను ఈ నియామక కమిటీలో సభ్యుడను అని, ఆ ధైర్యం గౌరవ అనిల్ కుమార్ యాదవ్ గారికి, శంకర నారాయణ గారికి, చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ గారికి, ధర్మాన కృష్ణదాసు, బొత్స సత్యనారాయణ గారికిహాహాఆ తెగువ ఉందా ?హావీరి ప్రమేయం కేవలం అభ్యర్ధులను ప్రకటించడం వరకే. ఎక్కువ మాట్లాడితే తోకలు ఉడుతాయి. నామినేటెడ్ పోస్టుకు చైర్మన్, డైరెక్టర్ నియామకానికి ముందే వీరి మీద పోలిసు కేసులు ఉన్నాయా ? వీరి అర్హతలేంటి ? కనీసం రెండు నిముషాలు వీరి కులం గురించి వర్గం గురించి లేక వీరి కులాన్ని ఉద్ధరించిన మూల పురుషుడి గురించి, ఆ కులంలో పుట్టి సమాజ పురోగతికి పాటుపడిన వ్యక్తులగురించి మాట్లాడ గలరా ? అవి ఏవి తెలియదు చివరకు బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ గురించి గాని, జ్యోతి బాబా పూలే గురించి కూడా తెలియదు, వారికి తెలిసింది ఒక్కటే రెడ్డి గారి డ్రైవర్ గా , సెక్యూరిటీ గార్డుగా , ట్రాన్స్పోర్ట్ ఇంఛార్జిగా వారి ఇండస్ట్రీలో వర్కర్ గా పనిచేసిన అనుభవం.హాలోకల్ గాహాహాఉన్న రెడ్డి ప్రతినిధి తో చెప్పించుకోవాలి. ఇప్పుడు ప్రకటించిన చైర్మన్ డైరెక్టర్లుహా పై చాల కేసులు ఉన్నాయి, భార్యను హింసించిన కేసు, బెట్టింగ్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, క్రిమినల్ కేసులు చాల ఉన్నాయి. ఒక్కసారి ప్రభుత్వం లిస్టును రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్ల కు పంపితే వీరి ఘనత మరియు చరిత్ర అందరికి తెలుస్తుంది. ఇక డైరెక్టర్లుగా నియమించిన వ్యక్తులు కేవలం ఒకే కుటుంబానికి చెందిన వారు మరియు ఒకే ప్రాంతంకు చెందినవారు ఎక్కువగా ఉన్నారు. ఉదాహరణకు సీరియల్ నంబర్ 42 లో చాత్తాద శ్రీ వైష్ణవ కార్పొరేషన్ విశాఖపట్నం నుండి ముగ్గరు, శ్రీకాకుళం విజయనగరం నుండి ఇద్దరు. ఈ కులస్తులు ఎక్కువగా ఉన్న జిల్లాల కు ప్రతినిధ్యంలేదు. అనంతపురము, కడప, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ కులానికి ప్రాతినిధ్యం లేకుండ చేశారు. ఈ జిల్లాలో మొదటిని నుండి పార్టీని అంటి పెట్టుకున్న వారిని తప్పించారు. కులాల నేపథ్యం, కులాల సామజిక స్థితిగతులు, జీవన విధానం, వ్యవహారాలు కట్టుబాట్లు ఏమి తెలియకుండా ఈ తరగతులవారికి సామాజిక అభ్యున్నతి కల్పిస్తారు అనుకోవడం శుద్ధ అవివేకం. ప్రభుత్వం ఈ అడ్డగోలు నియామకాలను రద్దు చేసి, నేర చరితులను అదుపులోకి తీసుకుని, సమాజ హితము కొరకు పనిచేసే వారిని గుర్తిస్తే మంచిది లేకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోహా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే

# వరద ముంపు బాధితులను ఆదుకున్న ముఖ్యమంత్రి



బాలాపూర్ : ప్రజాపాలన మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లేనిన్ నగర్ లో ఉన్న ప్రజలకు వరద నీటి గురైన ముంపు బాధితులకు 10 వేల రూపాయల సహాయం పంపిణీ ని ప్రారంభించిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మంత్రివర్యులు మాట్లాడుతూ.... మీర్పేట్ లో ఉన్న పెద్ద చెరువు తెగిపోయిందని చానల్స్ వాళ్లు తప్పు ప్రచారం చేయడం ట్రోలింగ్ ఇవ్వడం ముమ్మాటికీ ప్రజలను భయపెట్టడం ఏ ఛానల్ వాళ్ళయినా నిజాన్ని ప్రజలకు చూపించడంలో బాగుంటుందని అన్నారు. దయచేసి ప్రజలందరికీ అబద్ధాన్ని లాగా భయభ్రాంతులకు గురి చేయొద్దని రిక్వెస్ట్ గా చెప్పారు. ఇటీవలి భారీ వర్షాలకు ఇళ్లలో నీరు చేరి ఇబ్బందులు పడ్డ వరద బాధితులకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రకటించిన సహాయాన్ని మీర్ పెట్ ప్రజలకు అందించడం జరిగింది .ఆపద కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సహాయము ఎంతో గొప్పది.వర్షం వల్ల నష్టపోయిన బాధితులకు ఆసరా గా ఉంటుందనీ మన సీఎం భావించి ప్రతి ఇంటికి వెళ్లి ఇవ్వమని చెప్పారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 550 కోట్లు మునిసిపల్ శాఖకు విడుదల చేసారు. కష్ట కాలంలో ఆదుకున్న ప్రభుత్వానికి ప్రజలు మనస్ఫూర్తిగా కృతజ్ఞతతో ఎల్లకాలం సీఎం పేదల జీవితాల్లో వెలుగులు విరజిమ్మే నీ కొనియాడారు. వరద బాధితులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుంది మంత్రివర్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ , మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావు, డి ఇ సత్యనారాయణ, ఏఈ కృష్ణయ్య, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు సిద్దుల లావణ్య బీరప్ప, కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాలనీవాసులు , టిఆర్ఎన్ అభిమానులు, మహిళా లు మహిళ అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ గుండా మల్లేష్ మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 20, ప్రజా పాలన :** మాజీ ఎమ్మెల్యే, సిపిఐ నాయకులు కామ్రేడ్ గుండా మల్లేష్ మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు అని తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక నాయకులు పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, తెలంగాణ సింగరేణి రిటైర్డ్ మెంట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గుండ మల్లేష్ సంతాప సభ ఏర్పాటు చేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనారోగ్యంతో మరణించిన ప్రముఖ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రజల ఆదరణతో 4 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో అసెంబ్లీ లో సిపిఐ ప్రతి పక్ష నాయకుడిగా పని చేశారని గుర్తు చేసుకున్నారు. ముందు గుండా మల్లేష్ చిత్ర పటానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ మల్లేష్ మరణం పీడిత ప్రజలకు, సింగరేణి కార్మికులకు తెలంగాణ రాష్ట్రానికి వామపక్ష ఉద్యమాలకు తీవ్ర లోటని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆత్మ శాంతించాలని 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, తెలంగాణ సింగరేణి రిటైర్డ్ మెంట్ కార్మిక సంఘం అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, నాయకులు రాజిరెడ్డి, చిప్ప రామస్వామి, బోసు, ఏ. రాజేశం, లింగయ్య, బి. దామోదర్, మామిడాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేయాలి

## ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 ( ప్రజాపాలన) : కార్యకర్తలందరూ సమన్వయంతో, సమిష్టితో పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సూచించారు. మంగళవారం జిల్లా పరిధిలోని ధారూర్ మండలానికి చెందిన గడ్డమీడి గంగారం గ్రామంలో తెరాస పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో కార్యకర్తలందరు అర్హులైన అందరితో ఓటర్ ఎన్రోల్మెంట్ చేయించాలని అన్నారు. సమావేశంలో భాగంగా గ్రామ కార్యకర్తలతో చర్చించి గ్రామ సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ తెరాస అధ్యక్షులు, గ్రామ రైతుబంధు అధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు అందరూ బాగా పనిచేయాలి అని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టిఆర్ఎన్ పార్టీ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు, గ్రామ సర్పంచ్ అమర్ నాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు గుప్త, విజయ్, వీరేశం, గ్రామ సమన్వయ కమిటీ సభ్యులు అమర్నాథ్, చంద్రయ్య, బస్వరాజ్, గోరప్ప, బందెప్ప, శ్రీనివాస్, యాదయ్య, కృష్ణ, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఇతరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితులకు పదివేలు అందజేసిన మంత్రి సబితా



బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 8వ డివిజన్ కమ్మగూడలో గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు నీట మునిగిన బాధితులకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రకటించిన విధంగా తక్షణ సహాయంగా 10,000 రూపాయలను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అందజేశారు. మంత్రివర్యులు మాట్లాడుతూ... ఆపదలో ఉన్నవారిని ముఖ్యమంత్రి ఆదుకోవడంలో అదేవిధంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేటట్లు చేస్తున్న వ్యక్తిత్వం కలిగిన సీఎం అన్నారు. వచ్చే రెండు మూడు రోజుల్లో వర్షాలు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది మీరందరూ జాగ్రత్త ఉండాలి, దిగువ ఉన్న ప్రాంతాలను కాలనీలలోనీ కాల నివాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలినీ అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిక్ జైన్, ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, బాలాపూర్ ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, డి ఇ అశోక్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు , కార్పొరేషన్ కార్పొరేటర్లు, టిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, యూత్ అధ్యక్షులు నాగ నందీశ్వర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, టిఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమాచార్యులు గారి మృతి తీరని లోటు



మాటూరు గ్రామంలో వైద్య వృత్తి నిర్వహించి ఎంత మంది ప్రజల మన్ననలను పొందిన కష్టమాచార్యులు గారి మృతి తీరనిలోటని కాంగ్రెస్ నాయకులు మిరియాల శేషగిరి చిరు వ్యాపారుల సంఘం మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస రావు పేర్కొన్నారు. కృష్ణమాచార్యులు గారు వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మధిర ప్రాంతంలో లో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా కృష్ణమాచార్యులు గారు పనిచేశారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారి మరణం ఎంతో బాధాకరమని వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు.

# పలు నిర్మాణాలకు శంఖుస్థాపన చేసిన డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట. ప్రజాపాలన : వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి వర్యులు .వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ద్వారా ఆంధ్ర రాష్ట్రం దేశానికే దిశానిర్దేశం అవుతుంది. అదే విదంగా నరసరావుపేట నియోజకవర్గాన్ని ఆంధ్ర రాష్ట్రంలోనే ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్న శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నేడు 4.625 కోట్ల అంచనా విలువతో వరద నీటి కాల్వలు,సెంట్రల్ లైటింగ్ మరియు శ్మశాన వాటికలో ప్రత్యేక నిర్మాణాలకు మంగళవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల ప్రచారం సమయంలో "గడప గడపకు వైస్సార్సీపీ " కార్యక్రమంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ముందుకు పోతున్నాం.అదే నేపథ్యంలో నాడు ఇచ్చిన హామీలను నేడు నెరవేరుస్తూ సంబంధిత పనులకు శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తూ అతి త్వరలో నాణ్యత తో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేస్తున్నామని అన్నారు. 24&25వ వార్డ్ :1 కోటి 99 లక్షల రూపాయల తో వరద నీటి కాలువ నిర్మాణం.స్థానిక రావిపాడు రోడ్ నందుగల కొండపల్లి హాస్పిటల్ నుండి SKRBR కాలేజ్ వరకు గల వరద నీటి కాలువ నిర్మాణానికి 199 లక్షల రూపాయల అంచనా విలువతో శంఖుస్థాపన చేయటం జరిగింది. ఈ కాలువ నిర్మాణం వలన ఆ ప్రాంతంలో గల డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడుతుందని తెలియజేశారు. ప్రతి ఏటా వర్షాకాలంలో ఈ ప్రాంతంలో పూడికల వలన వరద నీరు రోడ్లపైకి రావటం వలన అసౌకర్యం కలుగుతుందని ఈ నిర్మాణం వలన సదరు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.వ వార్డ్ & స్వర్గపురి -1: 81 లక్షల రూపాయల అంచనా విలువతో గుంటూరు రోడ్ నందు సెంట్రల్ లైటింగ్ మరియు స్వర్గపురి నందు విద్యుత్ శ్మశాన వాటిక నిర్మాణము.స్థానిక 2 వ వార్డ్ పరిధిలోని స్వర్గపురి మొదలు R K రెస్టారెంట్ వరకు గల సెంట్రల్ లైటింగ్ నిర్మాణం కొరకు 11 లక్షల రూపాయలు తో శంఖుస్థాపన చేయటం జరిగింది మరియు సుమారు 70 లక్షల రూపాయల అంచనా విలువతో స్వర్గపురి నందు విద్యుత్ శ్మశానవాటిక నిర్మాణానికి శంఖుస్థాపన చేయటం జరిగింది. ఈ నిర్మాణం వలన కరోనా వలన మృతి చెందిన వారికి దూరంగా గుంటూరు, విజయవాడలో ఖననం చేయాల్సిన అవసరం లేకుండా మన పట్టణంలోనే ఖననఉ చేసే సౌకర్యం కలుగుతుంది అదే విదంగా వాయు కాలుష్యం కూడా చాలా మేరకు నియంత్రించవచ్చును అని తెలియజేసారు. 9వ వార్డ్ నందు: 22.5 లక్షల రూపాయల అంచనా విలువతో సెంట్రల్





లైటింగ్ నిర్మాణం.స్థానిక 9 వ వార్డ్ నందు వేంకటేశ్వరస్వామి గుడి వద్ద నుండి కోటప్పకొండ రోడ్ మీదుగా రవాణా శాఖ కార్యాలయం వరకు సుమారు 22.5 లక్షల రూపాయల అంచనా విలువతో సెంట్రల్ లైటింగ్ నిర్మాణానికి శంఖుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మార్కెట్ యార్డ్ - 1.20కోట్ల అంచనాతో ఓవర్ హెడ్ రిజర్వాయిర్(వాటర్ ట్యాంక్) నిర్మాణం.స్థానిక నరసరావుపేట మార్కెట్ యార్డ్ నందు సుమారు 120 లక్షల రూపాయల అంచనా విలువతో ELSR( వాటర్ ట్యాంక్) నిర్మాణానికి శంఖుస్థాపన చేయటం జరిగింది. ఈ నిర్మాణం ద్వారా పట్టణంలో వివిధ ప్రాంతాలకు నీటి సరఫరా మెరుగ్గా చేయవచ్చునని 9,8,7 వార్డుల ప్రజలకు మెరుగైన నీటి సరఫరా మరిన్ని కొత్త కనెక్షన్లు అందివ్వగలమని తెలియజేసారు. ఈ విదంగా సుమారు 4.625 కోట్ల రూపాయలతో నేడు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టామని తెలియజేసారు. నరసరావుపేట పట్టణం నుండి 8 కిలోమీటర్ల పరిధిలో నీటిని సరఫరా చేసే విదంగా సామర్థ్యం పెంచామని కావున శివారు ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా 7,8,9 వార్డులందు మరియు సాయి నగర్ నందు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్త కనెక్షన్లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మునిసిపల్ కమిషనర్ కె.రామచంద్రా రెడ్డి , మునిసిపల్ ఇంజినీర్ రామ్మోహన్ , DE శ్రీనివాసరావు ,నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ S A హనీఫ్ , వైస్సార్సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దిరెడ్డి నరసింహారెడ్డి , వైస్సార్సీపీ యువజన నాయకులు N K ఆంజనేయులు , వైస్సార్సీపీ సీనియర్ మహిళా నాయకురాలు సుజాత పాల్ ,రెడ్డి నగర్ వైస్సార్సీపీ నాయకులు ,శివకోటి ,మాబు,తిపరయ్య,శ్రీనివాసరావు, గాలం కోటేశ్వరరావు ,జోసెఫ్ రెడ్డి,పాలపర్తి వెంకటేశ్వరరావు, సింధుకురి శ్రీనివాసరావు, మల్లెల అశోక్ ,వేముల శివ ,తలారి నాని,వైస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జగన్మోహన్ రావు సొంత ఖర్చుతో పట్టణం లో పలు సహాయక చర్యలు



నందిగామప్రజాపాలన: నందిగామ పట్టణంలోని 18 వ వార్డులో డ్రైనేజ్ నీటిని తరలించేందుకు చేపట్టిన పనులను వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా"మొండితోక. అరుణ్ కుమార్ పరిశీలించా రు వర్షాలు కురిసిన ప్రతిసారి పట్టణంలోని 18 వ వార్డులో డ్రైనేజీలు పొంగి ఇల్లు ముంపునకు గురవు తున్నాయని సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చే స్తున్నట్లుఆయన పేర్కొన్నారు.వార్డులో సొంత ఖర్చు తో నిర్వహిస్తున్న డ్రైనేజ్ తరలింపు పనులను ఆది వారం ఆయన పరిశీలించారుఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ అల్ప పీడనం వల్ల గత ఐదు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలకు నందిగామ పట్టణంలో ని 18 వ వార్డులో పలు ప్రాంతాలలో డ్రైనేజీలు పొంగి ఇల్లు ముంపునకు గురయ్యాయని ,మూడు రోజుల క్రితం వార్డుల్లో పర్యటించగా ప్రజలు సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చారని ,దీంతో శాసనసభ్యులు జ గన్మోహనరావుసహకారంతో సొంత ఖర్చుతో జెసిబి తో కాలువలు తవ్వి బురద నీటిని బయటకు తరలి స్తున్నట్లు తెలిపారుముంపునకు గురవకుండా శాశ్వత పరిష్కారానికి ఎమ్మెల్యే జగన్మోహన్ రావు ప్రత్యేక చ ర్యలు తీసుకుంటున్నారని ,సమస్యను పరిష్కరించేం దుకు ఎమ్మెల్యే జిల్లా ఉన్న తాధికారులకు ,ప్రభుత్వా నికి నివేదికలు పంపినట్టు తెలిపారు.

## జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన చల్ల రామయ్య



బాపట్ల ప్రజాపాలన :ఈరోజు బాపట్లలో వైయస్సార్ పార్టీ నాయకులు చల్లా రామయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీ వర్గాల్లో వెనకబడిన సంచార జాతులకు ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు బాపట్ల మొండి బండ కులస్తులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి నివాసంలో మొండి బండ కులం నాయకులు ఉప సభాపతి కోన రఘుపతిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నరాల సెట్టి ప్రకాష్ రావు మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిని కృష్ణమూర్తిగారు బాపట్ల మొండి బండ కుల పెద్దలు పసుపులేటి సాంబయ్య కత్తుల జార్జి పసుపులేటి శేషులు చల్లా శ్రీను కామా దుల నాగేశ్వరరావు పసుపులేటి ఏడుకొండలు కత్తుల గోపి కత్తుల మాంకాళి దేవర రాంబాబు దార్ల శ్రీను కత్తుల వెంకటేష్ పెండ్యాల డేవిడ్ పసుపులేటి వినయ్ పసుపులేటి స్వామియే లు పసుపులేటి ఆంజనేయులు పాల్గొనడం జరిగింది.

## ఆమంచిని కలిసిన ముస్లిం సంచార జాతుల కార్పోరేషన్ డైరెక్టర్ సయ్యద్ ఆయుబ్

వేటపాలెం ప్రజాపాలన: చీరాల వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ మాజీ ఎంఎల్ఏ ఆమంచి కృష్ణమోహన్ ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన ముస్లిం సంచార జాతుల కార్పోరేషన్ డైరెక్టర్ సయ్యద్ ఆయుబ్. ఈ సందర్భంగా ఆయుబ్ మాట్లాడుతూ నూతనంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు కార్పోరేషన్ డైరెక్టర్ లను ఎన్నుకున్న తరుణంలో ప్రకాశం జిల్లా నుంచి తనను ఎన్నుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. తనకు కలిపించిన ఈ బాద్యతను పూర్తిగా నిబద్ధతతో నిర్వహిస్తానన్నారు. అలాగే తమ వైకాపా నాయకుడు ఆమంచి ఆశిస్సులతోనే ఇది సాధ్యమైనదన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రిగోరి, ముస్లిం నాయకులు మాజీ సర్పంచ్ సయ్యద్ షమీం, షేక్ నాయబా, పఠాన్ ఇంతియాజ్, షేక్ బాబు, సయ్యద్ బాబర్, దాదా పాల్గొన్నారు.



## ఫౌండేషన్ తరపునా ఆదర్శ మహిళ అవార్డు అందుకున్న ఎమ్మెల్యే : విడుదల రజిని

రాజుపాలెం ప్రజాపాలన:గుంటూరు జిల్లా అనుపాలెం గ్రామం లో స్థాపించినటువంటి లిమదర్ ఫాదర్ మెమోరియల్ ఫౌండేషన్లి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విడుదల రజిని కి మంగళవారం రోజు ఫౌండేషన్ తరపునా ఆదర్శ మహిళ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వేముల ధనుంజయ గోపి మాట్లాడుతూ గత ఏడు నెలల నుండి కరోనా వైరస్ తీవ్రత వల్ల ఉపాధి లేక తినడానికి తిండిలేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గుంటూరు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రజలు ఇబ్బందులు పడకుండా లిఆపదలో ఉన్నప్పుడే ఆదుకోవాలి కష్టాల్లో ఉన్నప్పుడే సహాయం చేయాలి అనే నినాదంతోలి నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రజలకు ఆర్థికంగా మరియు బియ్యం నిత్యవసర సరుకులు కూరగాయులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అదేవిధంగా మహిళలు విద్యలోనూ ఉద్యోగంలోనూ కాకుండా ప్రజాసేవ చేయడంలో కూడా ముందు ఉండవచ్చని లిఅందరు మహిళలకు ఆదర్శంగా నిలిచినా సందర్భంగాలి ఫౌండేషన్ తరపునా లిఆదర్శ మహిళ అవార్డును అందజేయటం జరిగిందని తెలియజేశారులి. అనంతరం అవార్డు గ్రహీత విడుదల రజిని మాట్లాడుతూ మదర్ ఫాదర్ మెమోరియల్ ఫౌండేషన్ నీ విద్యార్థిగా ఉన్న టైంలో తన స్నేహితులతో కలిసి ప్రారంభించి లాక్డౌన్ సమయంలో ప్రజలకు సహాయం చేసినటువంటి ఎన్నో సేవా కార్యక్రమాలను చూసి ఫౌండేషన్ చైర్మన్ నీ మరియు ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఆమే ఒక్క మంచి గుణం తో లివారికీ తీసుకొని వెళ్లినా శాలువాను ఫౌండేషన్ చైర్మన్



ధనుంజయ గోపి కి కప్పి ఈ సన్మానం చేశారులి . ఈ యొక్క ఆదర్శ మహిళ అవార్డు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమం లో గుంజి శ్రీనివాసరావు వేముల బాలరాజు రవి బాజీ మరియు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మందుల దుకాణాల్లోనే వైద్యం





పొన్నూరు ప్రజాపాలన : మందుల దుకాణాల్లోనే వైద్యం చేటున్నారు దుకాణ దారులు.ఎటువంటి వైద్య విద్య లేకుండా ,నిబంధనలకు విరుద్ధంగా ,అక్రమంగా వైద్యం చేసా నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు.నిడుబ్రోలులో కొన్ని మందుల దుకాణాల్లో యధేచ్ఛగా వైద్యం చేస్తున్నారు.అమాయక ప్రజలకు వైద్యం చేస్తూ ఇంజెక్షన్ లు సిలైన్ లు ఎక్కిస్తున్నారు. అలాగే రక్త పరీక్షల కోసం నమూనాలు తీస్తున్నారు. నిపుణులైన వైద్యులు చేసే చికిత్స మొత్తం వీరు చేయడం దారుణం అని ప్రజలు విమర్శిస్తు న్నారు. వీరు చేసే వైద్యం వికటించి ఏదైనా జరగ రానిది జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు.దీనికి సమాధానం చెప్పాల్సింది సంబంధిత అధికారులే.....! శాఖల మధ్య సమన్వయ లోపం కారణమే అని తెలుస్తోంది.అమాయకులు ,నిరక్షరాస్యులు ,పేద వర్గాల ప్రజలు ఇక్కడికి వచ్చి వైద్యం చేయించు కుంటున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే పెద్ద పెద్ద ఆపరేషన్ లు సైతం మేము సిద్ధం అనే ధీమా వీరి మాటల్లో వినపడుతోంది.అసలే కరోన వల్ల ప్రజలు భయ భ్రాంతులకు లోనవుతున్నారు.ఆ భయమే ఇలాంటి వారి పాలిట ఆదాయ వనరుగా మారింది.అలాగే పలు రకాల నిషేధిత మందులు సైతం వీరు విక్రయిస్తున్నారు.డాక్టర్ చీటి లేకుండా ష డేషన్ మందులు సైతం అధిక ధరలకు అమ్ముకుంటున్నారు.రైల్వే స్టేషన్ పరిధిలో ఉన్న ఆకతాయిలు టార్గెట్ చేసుకొని వీళ్ళు నిషేధిత మత్తు మందులు ,కోల్డ్ శిరప్ లు డాక్టర్ చీటి లేకుండా ఏడా పెడా విక్రయిస్తున్నారు. ఈ యూత్రే కరాలు వాడటం కారణంగానే రైల్వే స్టేషన్ పరిధిలో సంచరించే ఆకతాయిలు మత్తులో సంఘ విద్రోహక చర్యలకు పాల్పడుతు న్నారు.వీరిని కట్టడి చేయకపోతే ఇటు సమాన్యులు ఇబ్బందులు పడటంతో పాటు ,అసాంఘిక శక్తులు పెట్రేగిపోయే ప్రమాదం ఉంది.అధికారులు సత్వర్యమే చర్యలు తీసుకోవాలి.లేకుంటే భవిషత్తులో జరిగే ప్రమాదాలకు బాధ్యత వహించాల్సి వస్తుంది.

## కరోన పట్ల అశ్రద్ద తగదు: ఎంపిడివో కె నేతాజీ



వేటపాలెం . ప్రజాపాలన: కారోన పట్ల అశ్రద్ద తగదని అని నిర్లక్ష్యం లేకుండా ఉండాలని ఎంపిడివో కె నేతాజీ అన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో మంగళవారం కోవిడ్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దారు కె ఎల్ మహేశ్వరరావు అధ్యక్షత వహించారు. కోవిడ్ పై ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై, పాటించాల్సిన సామజిక దూరంపై, అవగాహనా రాహిత్యము వహిస్తున్నారని, రెండోవసారి కారోన వస్తే పరిస్థితి చాలా ఇబ్బంది కరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం అక్టోబర్ 30 వరకు కారోన ప్రభలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ర్యాలీలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించిందన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఆరోగ్య కేంద్ర వైద్యధికారి డాక్టర్ ప్రభాకరరావు, వ్యవసాయాధికారి ఐ కాశీ విశ్వనాద్, ఎఎస్ఐ వెంకటపతి, ఎపిఎం బూదాటి శ్రీనివాసరావు, మహిళా సంరక్షణ అధికారులు, ఎఎన్ఎం లు, డ్వాక్రా అనిమేటర్లు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో వివిధ అలంకరణలలో అమ్మవార్లు దర్శనం



**పిడుగురాళ్ల, అక్టోబరు 20 ప్రజాపాలన :** దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైన సందర్భంగా నాల్గవ రోజు పట్టణంలోని పలుదేవాలయాల్లో అమ్మవార్లను పలురకాలుగా అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం, కనకదుర్గమ్మతల్లి దేవాలయం, గంగమ్మతల్లి దేవాలయం, నాగులగుడి, శివాలయం, వెంకటేశ్వరస్వామి దేవాలయం, తదితర దేవాలయాల్లో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు దేవాలయాలకు వచ్చి బతుకమ్మలకు పూజలు నిర్వహించి అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కొన్నిదేవాలయాల్లో ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు భోజన ఏర్పాట్లు కూడా చేశారు. కరోనా నేపథ్యంలో తక్కువ మంది భక్తులను ఆలయ ప్రవేశం కల్పించడం జరుగుతుందని పలుదేవాలయాల కమిటీ సభ్యులు పేర్కొంటున్నారు.


అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం
Ambedkar Rajaneethi Movement (ARM)
www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు
1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.
ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం
అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.
జై భీం, జై ఫూలే, జై బహుజన
సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్

ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 21, అక్టోబరు 2020

# జీఎస్టీ రేట్లపై రాష్ట్రాలకు స్వేచ్ఛ!

జీఎస్టీ రేట్లపై రాష్ట్రాలకు స్వయం నిర్ణయాధికారాలను ఇచ్చే విషయాన్ని మనం పరిశీలించాలి. పలు సంపన్న దేశాలు తమ రాష్ట్రాలకు ఇటువంటి అధికారాలను ఇచ్చాయి. ఇందుకొక మంచి ఉదాహరణ కెనడా. తక్కువ ఆదాయం, అధిక వ్యయాలతో సతమతమవుతున్న రాష్ట్రాలలో వేర్పాటువాదం ప్రబలకుండా నిరోధించి, దేశ సమైక్యతను మరింతగా పటిష్ఠం చేసేందుకు జీఎస్టీ అమలులో కెనడా నమూనా విశేషంగా తోడ్పడుతుంది. వస్తుసేవల పన్ను (జిఎస్టీ)ను అమలుపరచక ముందు అంతర్రాష్ట్ర సరుకుల రవాణా ఇబ్బందులు కలిగించేదిగా ఉండేది. జిఎస్టీ విధానంలో సకల సరుకులను ఒకే రకమైన సంవర్గాల (కేటగిరీస్) వారీగా వర్గీకరిస్తారు. ఒకే సంవర్గానికి చెందిన సరుకులపై దేశవ్యాప్తంగా ఒకే పన్నురేటును విధిస్తారు. ఇదే జిఎస్టీ ప్రత్యేకత. ముంబైలోని ఒక వ్యాపారి, కటక్ ఢిల్లీ నగరాలలో విక్రయించే ఒకే రకమైన సరుకులపై భిన్న జిఎస్టీ రేట్లను పరిగణనలోకి తీసుకోవల్సిన అవసరం నేడు ముంబైలోని వ్యాపారులకు లేదు. రాష్ట్రాలు మాత్రం తమ అవసరాల మేరకు అమ్మకపుపన్నును విధించే స్వతంత్ర అధికారాలను వదులు కోవడానికి సమ్మతించలేదు. జిఎస్టీని అవి తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ వ్యతిరేకతను అధిగమించడం కోసం రాష్ట్రాలకు కేంద్రం ఒక చట్టబద్ధమైన వాగ్దానం చేసింది. వస్తుసేవల పన్ను అమలు ప్రారంభమయిన నాటి నుంచి ఐదు సంవత్సరాల పాటు ఆ పన్ను వసూళ్ళలో లోటు ఏర్పడితే ఆ మేరకు పరిహారం ఇవ్వడానికి కేంద్రం అభయమిచ్చింది. జిఎస్టీ వసూళ్ళు ఏటా 14 శాతం మేరకు పెరుగుతాయనే అంచనాతో రాష్ట్రాలకు చెల్లించవలసిన నష్టపరిహారాన్ని గణించారు. ప్రస్తుత సమస్య ఏమిటంటే, జిఎస్టీ అమలు ప్రారంభించినప్పటి నుంచి నాలుగు సంవత్సరాలుగా దేశ ఆర్థికవ్యవస్థ క్రమంగా దిగజారిపోతోంది. వస్తుసేవల పన్ను వసూళ్ళు అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయి. కొవిడ్ మహమ్మారితో ఆర్థికవ్యవస్థను మరింత జటిల సమస్యలు చుట్టుముట్టాయి. ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రాలకు నష్టపరిహారాన్ని చెల్లించలేని కేంద్రం వాటికి మొత్తం రూ.2.35 లక్షల కోట్లు బాకీ పడింది. దాంతో తన వాగ్దాన పాలనకు గాను అది ఒక ప్రతిపాదన చేసింది. తాను స్వయంగా రూ.1.1 లక్షల కోట్లు రుణం తీసుకుని ఆ సొమ్మును రాష్ట్రాలకు అందిస్తానని, ఆ డబ్బును అవి తమ వ్యయాలకు ఉపయోగించుకోవచ్చని పేర్కొంది. అయితే ఆ రుణంపై వడ్డీని రాష్ట్రాలే చెల్లించాలని కేంద్రం షరతు విధించింది.ఆ వడ్డీ భారాన్ని భరించేందుకు రాష్ట్రాలు ససేమిరా అన్నాయి. జిఎస్టీ తమ స్వతంత్ర ప్రతిపత్తిని హరించివేసిందనేది రాష్ట్రాల ప్రధాన ఫిర్యాదు. గతంలో అమ్మకపు పన్నురేటును తమ అవసరాలకు అనుగుణంగా మార్చేందుకు ప్రతి రాష్ట్రానికీ అధికారముండేది. ఉదాహరణకు హిమాచల్‌ప్రదేశ్, హౌజ్ హీటర్లపై అధిక అమ్మకపుపన్నును వసూలు చేసేది. అలాగే తమిళనాడు ఎయిర్ కండిషనర్లపై భారీ అమ్మకపు పన్ను విధించేది. హిమాచల్‌లో హీటర్లు, తమిళనాడులో ఎయిర్ కండిషనర్లు ఎక్కువగా అమ్ముడుపోయే వస్తువులు కనుక అవి ఆయా రాష్ట్రప్రభుత్వాలకు మంచి ఆదాయాన్ని సమకూర్చేవి. జిఎస్టీతో ఆ రాష్ట్రాలు దాన్ని కోల్పోవలసి వచ్చింది. ఇప్పుడు ఆదాయాన్ని పెంచుకోవాలంటే జిఎస్టీ రేట్లను పెంచే అధికారం రాష్ట్రాలకు లేదు. ఏ రాష్ట్రమైనా ఒకహైవే లేదా మెట్రో నిర్మించదలుచుకుంటే అందుకు అవసరమయ్యే నిధులను సమకూర్చుకునే వెసులుబాటు జిఎస్టీ వల్ల రాష్ట్రాలకు లేకుండా పోయింది. ఈ ఆర్థిక విపత్తు దాదాపు అన్ని రాష్ట్రాలకు అత్యంత దుర్భరంగా పరిణమించింది. పరిస్థితి ఇప్పుడే ఇలా ఉంటే, పరిహారం చెల్లించేందుకు కేంద్రం హామీ ఇచ్చిన ఐదు సంవత్సరాల గడువు అనంతరం మరెంత తీవ్ర సమస్యల నెదుర్కోవలసివస్తుందోనని రాష్ట్రాలు తీవ్రంగా కలవరపడుతున్నాయి. కేంద్రం అభయమిచ్చిన గడువు తరువాత ఆదాయలోటును ఎలా భర్తీ చేసుకోవాలనేది రాష్ట్రాలకు అగమ్యగోచరంగా ఉంది. కొన్ని రాష్ట్రాలకు ఆదాయం 40శాతం మేరకు తగ్గిపోయే అవకాశముంది. అంత భారీ ఆదాయ లోటుతో అవి తమ పోలీసు, రెవెన్యూ సిబ్బందికి వేతన భత్యాలు కూడా చెల్లించలేని దుర్భర పరిస్థితి ఏర్పడుతుంది. అదే జరిగితే ఆ రాష్ట్రాలలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించిపోతాయనడంలో సందేహం లేదు. జిఎస్టీ రేట్లపై రాష్ట్రాలకు స్వయం నిర్ణయాధికారాలను ఇచ్చే విషయాన్ని మనం పరిశీలించాలి. పలు సంపన్న దేశాలు తమ రాష్ట్రాలకు ఇటువంటి అధికారాలను ఇచ్చాయి. ఇందుకొక మంచి ఉదాహరణ కెనడా. కెనడాలో మూడురకాల జిఎస్టీ అమల్లో ఉంది. ఆల్బెర్టా రాష్ట్రంలో విక్రయించే వస్తువులపై 5శాతం 'ఫెడరల్' జిఎస్టీని మాత్రమే వసూలు చేస్తారు. బ్రిటిష్ కొలంబియాలో 5 శాతం 'ఫెడరల్' జిఎస్టీ, 7శాతం ప్రొవిన్షియల్ స్టేట్స్ ట్యాక్స్ (పిఎస్‌టి)ని వసూలు చేస్తారు. ఆంటారియో రాష్ట్రంలో ఈ రెండు పన్నులను కలిపివేసి 13శాతం హార్మొనైజ్డ్ సేల్స్ ట్యాక్స్ (హెచ్‌ఎస్‌టి)ను వసూలు చేస్తారు. ఇందులో ఫెడరల్ ప్రభుత్వ 5శాతం వాటా భాగంగా ఉంటుంది. కెనడాలో జిఎస్టీ రేట్లలో ఎంత వైవిధ్యమున్నప్పటికీ అంతర్రాష్ట్ర సరుకుల రవాణా యథేచ్ఛగా, నిర్నిరోధంగా సాగుతోంది. ఎక్కడా సరిహద్దు తనిఖీలు అనేవి ఉండవు. కొనుగోలుదారు రాష్ట్రంలో వర్తించే జిఎస్టీనే విక్రయదారు వసూలు చేసుకుంటాడు. ఉదాహరణకు విక్రయదారు 'ఎ' అల్‌బెర్టాలో విక్రయించే వస్తువులపై కేవలం 5 శాతం 'ఫెడరల్' జిఎస్టీని వసూలు చేసుకుంటాడు. అదే విక్రయదారు అల్‌బెర్టాలో 5 శాతం 'ఫెడరల్' జిఎస్టీ, 7 శాతం పిఎస్‌టి వసూలు చేసుకుంటాడు. బ్రిటిష్ కొలంబియాలో 'బి'అనే కొనుగోలుదారుకు అమ్మిన సరుకులపై మొత్తం 12 శాతం జిఎస్టీ వసూలు చేసుకుంటాడు. బ్రిటిష్ కొలంబియాలోని కొనుగోలు దారు 'బి' ఆ సరుకులను ఆంటారియోలోని కొనుగోలుదారు 'సి'కి విక్రయిస్తాడు. ఈ కొత్త పరిస్థితిలో, ఆంటారియోలోని కొనుగోలు దారు 'సి' నుంచి 12 శాతం జిఎస్టీని వేరు చేసి (5 శాతం 'ఫెడరల్' జిఎస్టీ, 7 శాతం పిఎస్‌టి), 13 శాతం హెచ్‌ఎస్‌టి వసూలు చేసుకుంటాడు. ఈ పన్నులు –జిఎస్టీ, పిఎస్టీ, హెచ్ఎస్టీ – అన్నిటినీ కెనడా ఫెడరల్ ప్రభుత్వమే వసూలు చేసి, ఆ సొమ్మును నిబంధనల ప్రకారం రాష్ట్రాలకు పంపిణీ చేస్తుంది. కెనడా అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మనమూ సత్వరమే మన రాష్ట్రాలకు ఇటువంటి స్వతంత్ర ప్రతిపత్తిని సమకూర్చాలి. తక్కువ ఆదాయం, అధిక వ్యయాలతో సతమతమవుతున్న రాష్ట్రాలలో వేర్పాటువాదం ప్రబలకుండా నిరోధించి, దేశ సమైక్యతను మరింతగా పటిష్ఠం చేసేందుకు జిఎస్టీ అమలులో కెనడా నమూనా విశేషంగా తోడ్పడుతుంది.

# మహిళల అవకాశాలను హరించే విద్యా విధానం



నూతన విద్యా విధానం (ఎన్ఇపి)ను జులై 29న క్యాబినెట్ ఆమోదించింది. ఇది ప్రతి కుటుంబాన్ని ప్రభావితం చేస్తుంది. 2015 నాటికి లక్ష పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా ఉన్నాయి. వీటన్నింటినీ కలిపి క్లస్టర్ స్కూళ్లుగా మార్చనున్నారు. దానివల్ల అనేక గ్రామాల్లో స్కూళ్ళు మూతపడవచ్చు. గ్రామాల్లో అందుబాటులో స్కూలు లేనట్లయితే ప్రధానంగా ఆడపిల్లల్ని దూరంగా పంపించి చదివించడానికి సిద్ధపడరు. ఇది ఆడపిల్లల మీద చాలా పెద్ద ప్రభావం కలిగిస్తుంది. 3 నుంచి 8 సంవత్సరాల వరకు చిన్నారులను ఒక గ్రూపుగా చేసి...ప్రీ ప్రైమరీ పాఠశాలగా అంగన్‌వాడీ బడిని మార్చనున్నారు. అంగన్‌వాడీ ఉద్యోగినులు పూర్తికాలం ఉద్యోగులుగా లేరు. ప్రధానంగా పోషకాహారం అందించడం, దానితోపాటు పిల్లల మెదడు ఎదిగే పద్ధతుల్లో పాటలు, ఆటలు నేర్పే విధానం కొనసాగుతోంది. దీనికి స్కూలు విద్యను జోడించడం వల్ల వచ్చే ప్రయోజనం లేకపోగా నాణ్యమైన విద్యను కూడా అందించగలిగే పరిస్థితులు ఉండవు. అంగన్‌వాడీ టీచర్లు తమను ఉద్యోగులుగా గుర్తించాలని చిరకాలంగా చేస్తున్న డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు అదనపు బాధ్యతలను మోపడం అంటే మహిళల శ్రమను గుర్తించని వైఖరికి ఇది తార్కాణం. మహిళల శ్రమను తక్కువ చేసే పితృస్వామ్య భావజాల పరిరక్షణ ఇది.

వంట నేర్చుకుందాం !

ఆరో తరగతి నుంచి 11 సంవత్సరాల వయసులో సాంప్రదాయ కోర్సులు వృత్తి విద్యా కోర్సులు నేర్పబడతాయని చెప్పారు. 2016 లోనే బాల కార్మికుల చట్టంలో మార్పు తీసుకు వస్తూ వాళ్ల కుటుంబ సంస్థల పనులలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. నూతన విద్యా విధానం దానికి కొనసాగింపుగా ఉంది. ఫలితంగా ఆడపిల్లలకు ఇంటి పని, వంట పని, శుభ్రం చేయడం, కూరగాయలు తరగడంలో శిక్షణ ఇవ్వవచ్చు. సర్టిఫికెట్ ఇవ్వవచ్చు. అలాగే జుట్టు కత్తిరించడం, చెప్పులు కుట్టడం, సంప్రదాయ వృత్తులు కూడా చోటుచేసుకుంటాయి. వృత్తిదారుల కుటుంబాల బిడ్డలను ఆ సంప్రదాయ వృత్తులకు నెట్టివేయడం జరుగుతుంది. కుల వృత్తులను, సాంప్రదాయ వృత్తులను ప్రవేశపెట్టి తిరిగి కుల, లింగ వ్యత్యాసాలను బలపరిచే ప్రమాదం పొంచి ఉంది.

విద్యావకాశాల లేమి

డ్రాపవుట్ అయిన పిల్లల కోసం నిర్మించిన కస్తూర్బా స్కూళ్ల గురించి ఎన్ఇపి లో ఏమీ పేర్కొనలేదు. ఇప్పటికే దళిత, ఆదివాసీలు 28 శాతం మంది స్కూల్ మానేస్తున్నారు. రాబోయే కాలంలో ఈ విధానంలో మరింతగా స్కూలు వదిలేసే పిల్లలు పెరగవచ్చు. ఉన్నత విద్యకు సంబంధించి మధ్యలోనే మానివేయడానికి వీలు కల్పిస్తూ ఏర్పాటు చేయబడింది. పేద పిల్లల్లో చదువు మానేసే వారి సంఖ్యను పెంచుతుంది. గతంలో ఆడపిల్లకు పెళ్లి చేసేటప్పుడు ఇంటర్ వరకు పూర్తిగానివ్వండి, డిగ్రీ వరకు పూర్తిగానివ్వండి అని చెప్పే పద్ధతి కూడా పోతుంది. ఎప్పుడైనా చదువు ఆపుకోవచ్చు. సర్టిఫికెట్ వస్తుంది. కాబట్టి పెళ్లి చేయండి. అనేది ముందుకు వస్తుంది.

ఆన్‌లైన్ విద్య

పట్టణ ప్రాంతాల్లో 100 మందిలో ప్రస్తుతం 48 మంది నెట్ వినియోగిస్తుండగా...గ్రామాలలో 25 శాతం మందికి మాత్రమే ఈ సౌకర్యం ఉంది. మొబైల్‌ను మగవారు 67 శాతం, ఆడవాళ్ళు 29 శాతం వాడుతున్నారు. ఆన్‌లైన్ సదుపాయాలు లేని పేదలు విద్య అందుకునే అవకాశాన్ని కోల్పోతున్నారు. అమ్మాయిల మీద ఈ ప్రభావం మరింతగా ఉంటుంది. కుమార్తెను చదివించడానికి ఒక తండ్రి తనకున్న ఒక్క ఆవును అమ్ముకున్న వార్త పత్రికల్లో వచ్చింది. ఆడపిల్లలకి ఫోన్ల సదుపాయం మన సమాజంలో తక్కువ. ఇంట్లో మహిళలకు స్మార్ట్ ఫోన్లు అవసరం లేదనేది గణనీయంగానే ఉన్న భావజాలం. ఆడపిల్లకా! మగ పిల్లవాడికా! ఎవరికి స్మార్ట్ ఫోన్ ఇవ్వాలి? అంటే ముందు మగపిల్లలకే ప్రాధాన్యత ఉంటుంది. యూపీలో 500 కుటుంబాల్లో సర్వే చేయగా 8 శాతం అమ్మాయిలకు మాత్రమే నెట్ సదుపాయం వుంది. ఇంట్లో నెట్ సక్రమంగా రాకపోతే నెట్ వచ్చే ప్రాంతానికి వెళ్ళగలిగే భౌతిక పరిస్థితులు, రక్షణ లేకపోవడంతో ప్రస్తుతం ఆన్‌లైన్ పాఠాలు అందుకోవడంలో ఆడపిల్లలు మరింత వెనకబడి ఉన్నారు. దళితులు, శూద్రులు, మహిళలు విద్యకు అనర్హులు అన్న మనువాదం అమలు అవుతుంది. జండర్ స్పృహ లేని 'స్కూల్ కాంప్లెక్స్'లు ఇప్పటికే ఏడు కిలోమీటర్ల వరకు స్కూల్‌కి నడిచి వెళ్ళే బాలికలు ఉన్నారు. కాంప్లెక్స్ పాఠశాలలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఆడపిల్లలకు శాపం అవుతుంది. 15-18 సంవత్సరాల పిల్లల్లో 40 శాతం మంది అమ్మాయిలు స్కూళ్ళు మానివేస్తున్నట్లు బాలల హక్కుల జాతీయ కమిషన్ పేర్కొంది. లైంగిక వివక్షను అధిగమించేందుకు ఎన్ఇపి లో సానుకూలమైన చర్చలు, పరిష్కారాలు లేవు. లైంగిక అసమానతలు అధిగమించడానికి ఇచ్చే నిధులు కేంద్ర షరతులకు లోబడి ఇవ్వబడతాయి. మహిళల ఎడల వివక్షతను అధిగమించడం, సమాన అవకాశాలను కల్పించడం గురించి ఈ డాక్యుమెంట్ విస్మరించింది. నివాస ప్రాంతాల్లో ఉండే బస్తీ పాఠశాలలు అమ్మాయిలకు వరం లాంటివి. కానీ కొద్ది మంది పిల్లలున్న స్కూళ్లను మూసివేయడం ఇప్పటికే మన రాష్ట్రంతో సహా ప్రారంభమైంది. 2017లో 13 రాష్ట్రాలలో 1,47,494 స్కూళ్ళను మూసివేశారు. రాబోయే రోజుల్లో 25 శాతం స్కూళ్ళు దేశవ్యాప్తంగా మూసివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది ఓపెన్ విద్యను ప్రోత్సహించడానికి దారితీయవచ్చు. ఇందులో పిల్లలు కొందరు డిగ్రీ సర్టిఫికెట్లు తెచ్చుకోవచ్చు. కానీ నాణ్యమైన విద్యను, స్వేచ్ఛను, కదలికను కోల్పోతారు. ముఖాముఖి నేర్చుకోవడాన్ని, బహుముఖ జ్ఞానాన్ని కోల్పోతారు. స్కూల్ దూరమయ్యేకొద్దీ అమ్మాయిలు స్కూళ్లలో చేరడం తగ్గిపోతుందని 'మలాలా ఫండ్' ప్రతినిధి 'అనుభూతి పాత్ర' పేర్కొన్నారు. యుఎన్ఓ ప్రకటించిన అభివృద్ధి లక్ష్యాలు గాని, లైంగిక అసమానతలు, లైంగిక వేధింపుల గురించి కానీ ఇందులో లేవు. విలువ లేని శ్రామికులుగా బాలికలు నూతన ఆర్థిక విధానాల నేపథ్యంలో మహిళల పని సంఘటిత రంగంలో తగ్గిపోతుంది. 2005లో మహిళలకు 36 శాతం ఉపాధి ఉంది. ఇప్పుడు అది 21 శాతానికి తగ్గిపోయింది. ఎన్ఇపి వలన ఆడపిల్లలు లెక్కలు, సైన్స్, మెకానికల్ విద్య, సాఫ్ట్ స్కిల్స్ అందుకునే అవకాశాన్ని కూడా కోల్పోవచ్చు. విద్యా హక్కును 18 సంవత్సరాల వరకూ పెంచే ప్రతిపాదన ఇందులో లేదు.

ఇప్పుడు వివాహ వయస్సు 18 సంవత్సరాలు ఉన్నప్పటికీ 14 ఏళ్లకే వివాహాలు చేసే పద్ధతి కొనసాగుతూనే ఉంది. మహిళల వివాహ వయస్సు కూడా 21 సంవత్సరాలు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తుంది. కానీ విద్యా హక్కు లేకుండా, ఉచితంగా విద్య పొందే సదుపాయం లేకుండా కుటుంబాలు ఆర్థిక సదుపాయం ఇవ్వలేక ఆడపిల్లలు చదువుకోగలిగే పరిస్థితి ఏర్పడదు. పర్యవసానంగా నామమాత్రమైన వేతనాలతో అసంఘటిత రంగ శ్రామికులుగా మహిళలు మిగిలిపోయే పరిస్థితి ఏర్పడుతుంది.

స్త్రీత్వం

రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా సమానత్వాన్ని అందుకునేందుకు అవసరమైన చర్యలను చేపట్టే విధానాలు ఎన్ఇపి లో కనిపించవు. దానికి భిన్నంగా కాలం చెల్లిన మూఢ భావజాలానికి అనుగుణంగా స్త్రీలకు ఉండవలసిన లక్షణాలను గురించి నేర్పే విద్య ఉండాలని స్పష్టంగా పొందుపరచటం జరిగింది. సమానత్వం, సాధికారత స్థానంలో మహిళలను సేవికలుగా, రెండవ స్థాయి పౌరులుగా ఉండే విద్యను రూపొందించడం ఈ విద్యా విధానం ప్రత్యేకత. మహిళలను వెనక్కి నెట్టే ఈ మనువాద, ఆధిపత్య ధోరణి దేశాభివృద్ధికి, సమాజాభివృద్ధికి అత్యంత హానికరం.

# ఆకలి ఆక్రందన



గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ఈ ఏడాదికి ఆకలిపై ర్యాంకులివ్వగా ప్రపంచంలోనే భారతదేశం 94వ స్థానంలో అట్టడుగున కునారిల్లడం దేశంలోని వాస్తవ పరిస్థితులకు దర్పణం వంటిది. నిరుడు కూడా ఆకలి సూచీలో మన దేశానికి 102వ స్థానం వచ్చింది. అలాగని మెరుగు పడిందనుకుంటే పొరపాటు. గతేడాది 117 దేశాలను పరిగణనలోకి తీసుకోగా ఇప్పుడు 107 దేశాలను పరిశీలించడం వలన వచ్చిన తేడా తప్ప ఆకలి సమస్య కొంత తీరిందని కాదు. ఆకలి కేకల్లో మన దేశం మరింత అథమ స్థాయికి దిగజారిన తాజా ఆకలి సూచి లెక్కలు ఆందోళన కలిగిస్తున్నాయి. బ్రిక్స్ దేశాల్లో మన దేశం 27.2 పాయింట్ల స్కోర్‌తో అత్యల్ప స్థాయిలో ఉంది. అంతేకాదు, పొరుగునున్న పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ సైతం ఆకలి సూచీలో మన కంటే మెరుగ్గా పై స్థానాల్లో ఉన్నాయి. ఎక్కడో మారుమూలన దక్షిణాఫ్రికా లోని చిన్న దేశాలు మాత్రమే మన కంటే దిగువనున్నాయి. ఇంకా గ్లోబల్ హంగర్ ఇండెక్స్ పలు విషాదకర అంశాలను వెల్లడించింది. మన దేశ జనాభాలో 14 శాతం మంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని, ఐదేళ్ల లోపు బాలల్లో ఎత్తుకు తగ్గ బరువు లేని వారు 38 శాతం మంది అని, వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లలు 21 శాతం మంది అని కఠోర సత్యాలను బట్టబయలు చేసింది. ఇప్పటికీ పౌష్టికాహార లోపం వలన 3.7 శాతం మంది పిల్లలు మరణించడం అత్యంత ఆవేదన కలిగించే ఘోరం.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన ఆరున్నరేళ్లలో ఆకలి సమస్య తీవ్రమవుతోందనడానికి హంగర్ ఇండెక్స్ గణాంకాలే సాక్ష్యం. 2016లో 76 దేశాలకు ర్యాంకులివ్వగా 55వ స్థానంలో మన దేశం ఉంది. అప్పుడు పాకిస్తాన్, బంగ్లాదేశ్ మన తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇప్పటికొచ్చేసరికి బంగ్లాదేశ్ 75, పాకిస్థాన్ 88వ స్థానంలో మన కంటే పైనున్నాయి. దేశంలో ఆకలి సమస్య తీవ్రం కావడానికి ఆహార ధాన్యాల కొరత కారణం కాదు. ఆహార ధాన్యాల దిగుబడులు కొంచెం అటూ ఇటూగా 250-270 మిలియన్ టన్నులు లభిస్తూనే ఉన్నాయి. భారత ఆహార సంస్థ గోదాముల్లో 7 కోట్ల టన్నులకు పైగా నిల్వలు మూలుగుతున్నాయి. ప్రజలేమో ఆకలి, పౌష్టికాహార లోపంతో బాధ పడుతున్నారు. యుపిఎ హయాంలో ఆహార భద్రతా చట్టం వచ్చింది. ప్రజల కనీస ఆహారానికి ఆ చట్టం కొంత వరకైనా పూచీ పడుతోంది. చట్టాన్ని అమలు పర్చడంలో మోడీ సర్కారు ఘోరంగా విఫలమైందని ఆకలి సూచి ర్యాంకులే సూచిస్తున్నాయి. ఈ కాలంలో ప్రభుత్వం ఎఫ్‌సిఐని నిర్వీర్యం చేసింది. నగదు బదిలీ, ఒక దేశం-ఒక రేషన్ కార్డు వంటి వాటితో ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్)ను నీరుగార్చేందుకు ఉపక్రమించింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని, గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించే ఐసిడిఎస్ పథకాన్ని ప్రైవేటీకరిస్తోంది. నూతన విద్యా విధానంలో ప్రీ-ప్రైమరీ విధానాన్ని ప్రతిపాదించి అంగన్‌వాడీ కేంద్రాలకు ఎసరు పెడుతోంది. ఈ చర్యలన్నీ ఆహార భద్రతా చట్టానికి తూట్లు పొడిచేవే. కొన్ని వర్గాల ప్రజలను ఇప్పుడందుతున్న ఆహారానికి సైతం దూరం చేస్తాయి.

మామూలు రోజుల్లోనే ఆహార సమస్య దేశంలో తీవ్రంగా ఉంది. కరోనా మహమ్మారి వలన సమస్య మరింత ముదిరింది. ఉపాధి కోల్పోయి కోట్లాది మంది పొట్ట చేత పట్టుకొని రోడ్డున పడ్డారు. ప్రజల కొనుగోలుశక్తి దారుణంగా పడిపోయింది. ఇదే సమయంలో ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతోంది. దాని ప్రభావంతో ఆహార పదార్థాల ధరలు పెరిగి ప్రజలకు ఆహారం దూరమవుతోంది. కరోనా లాక్‌డౌన్ లోనూ ప్రజలకు అవసరమైన ఆహార ధాన్యాలను విడుదల చేసేది లేదని కేంద్రం భీష్మించింది. పనుల్లేక ఆకలితో ప్రజలు, వలస కూలీలు అలమటిస్తున్నా దుర్మార్గంగా వ్యవహరించింది. సరిగ్గా ఇప్పుడే రైతులకు, ప్రజల ఆహార భద్రతకు ముప్పుగా పరిణమించే వినాశకర వ్యవసాయ చట్టాలను బలవంతంగా రుద్దింది. ఎఫ్‌సిఐ పని చేసినప్పుడు, కనీస మద్దతు ధర, ఆహార పదార్థాల నిల్వలపై పరిమితులు ఉన్నప్పుడే ప్రజల ఆకలి కేకలు పిక్కటిల్లుతున్నాయి. అలాంటిది వ్యవసాయ సంస్కరణలు అమల్లోకొస్తే పరిస్థితులు మరింత దిగజారుతాయి. నయా-ఉదారవాద విధానాలు రెండు భారతాలను సృష్టిస్తున్నాయి. ఒకటి పేదలు మరింత పేదలుగా మారుతుండగా రెండవ వైపు అంబానీ, అదానీల సంపద ఇంకా ఇంకా పెరుగుతోంది. మోడీ ప్రభుత్వం రెండవ వైపు పని చేస్తోంది. ప్రభుత్వ విధానాలు మారితేనే ఆకలి సమస్య తీరుతుంది.

## బోనస్ కోసం తపాలా కార్మికుల నిరసన



వెల్గటూర్, అక్టోబర్ 20 (ప్రజాపాలన) : వెల్గటూర్ మండలం లోని ఎండపల్లి తపాలా పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ముందు తపాలా కార్మికులు నిరసన నిర్వహించారు. దసరా దీపావళి కి ప్రతి సంవత్సరం బోనస్ ఇచ్చే కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం బోనస్ ప్రకటించకపోవడం సోచనీయం మని ఎండపల్లి సబ్ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది వీరమా సమయములో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.ఎమ్ ప్రదీప్ కుమార్, తపాల సిబ్బంది బి. రాజేశం, జి మల్లయ్య, జి.మురళి, రంగాచారి, వి.ఎన్ స్వామి. వి ఆనందరావు, జే.నరసింహాచారి, ఎం.డి మహబూబ్ ఖాన్, ఎస్.కె సుజాఉద్దిన్, జి.సంతోష్, డి. అజయ్, శేఖర్, ఏ.వంశీ, ఆర్ రాజ్ కుమార్, ఎస్.కమల, కే.మౌనిక, ఎం.డి అప్సర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాంనూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం

**పశు వైద్యాధికారి డాక్టర్ ఎ.అశోక్**



వెల్గటూర్, అక్టోబర్ 20 (ప్రజాపాలన) : వెల్గటూర్ మండలం రాంనూర్ గ్రామంలో మంగళవారం రోజు పశువైద్యాధికారి డాక్టర్ అశోక్ ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బోడ మంజుల గంగయ్య పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు గొర్రెల కాపరులు ఉచిత పశు వైద్య శిబిరానికి ఎద్దులు గేదెలు, గొర్రెలు, మరియు మేకల, కోళ్లు తీసుకొని వచ్చి చికిత్స చేయించుకొని మందులు తీసుకున్నారు. ఈ శిబిరంలో 21ఆవులకు, 38 ఎద్దులకు,45 గేదెలకు, 25 గొర్రెలకు, మేకలకు, 153 కోళ్లకు చికిత్స చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎల్.ఎ స్.ఎ శ్రవంతి, గోపాలమిత్ర ముత్తయ్య, ఎం.పి.యు.ఏ పోచ మల్లు తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి పాలాభిషేకం

**అధ్యక్షులు బంధాల నరసయ్య**



వెల్గటూర్, అక్టోబర్ 27 (ప్రజాపాలన) :గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు కు మరియు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు వెల్గటూర్ మండల కేంద్రంలో మంగళవారం రోజు గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలిలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు బూరగడ్డ నరసయ్య మాట్లాడుతూ కాళేశ్వరం లింక్ టు పంప్ హౌస్ లో గౌడ కుల సంఘ ఈత చెట్టు తాటి చెట్టు ముంపుకు గురి అవుతున్నాయి. ఇందులో భాగంగా గౌడ కులస్తులకు నాలుగు ఎకరాల భూమితో పాటు ఈత తాటి చెట్లు పంపిణీ చేసి సోమవారం రోజున చెట్లను సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్ పెద్దపల్లి ఎం.పీ బోర్లకుంట నేతలతో కలిసి నాటీనారు. ఈ సందర్భం పురస్కరించుకొని పాలాభిషేకం నిర్వహించినట్లు బందెల నరసయ్య అన్నారు.గౌడ కుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు కుల పెద్దల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందెల నరసయ్య, తె.రా.స వెల్గటూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండె గణేష్, బుర్ర గడ్డ సంతోష్, సభ్యులు రంగు లక్ష్మయ్య రంగు భీమయ్య, రంగు రాజయ్య, బుర్ర చిలకల, బందెల సత్యనారాయణ, సింగం తిరుపతి, రంగు సత్తయ్య, బుర్ర గడ్డ సత్యనారాయణ సింగం అశోక్, బందెల రాజయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**32వ వార్డు కౌన్సిలర్ మల్లేపల్లి నవీన్ కుమార్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 ( ప్రజాపాలన) : తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేటట్లు ప్రతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని 32వ వార్డు కౌన్సిలర్ మల్లేపల్లి నవీన్ కుమార్ కొనియాడారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 32వ వార్డులో మహిళలకు 572 చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ..ఆడపడుచులకు కానుకగా బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం దేశంలోని ఏ రాష్ట్రంలో లేదని అన్నారు. ప్రతి పేదింటికి పెద్దన్నగా సిఎం కేసిఆర్ అండగా ఉంటాడనే నమ్మకాన్ని కలిగిస్తున్నాడని అభినందించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరను అందజేస్తామని విశ్వాసం కల్పించారు. ఆడపిల్లల రక్షణే ప్రథమ కర్తవ్యంగా భావించి షీ టీమ్ లను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ప్రతి కుటుంబం బతుకమ్మ, దసరా ఉత్సవాలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వార్డులో ఏ సమస్య ఉన్నా వెంటనే నా దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిట్యాల అనంత్ రెడ్డి, తోకల కృష్ణారెడ్డి, కుమ్మర్పల్లి గోపాల్ ముదిరాజ్, వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జమాలుద్దిన్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, ఆర్పి మరగద, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి



వలిగొండ ప్రజాపాలన: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని వాటికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు .మంగళవారం కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని నాశనం చేసిందన్నారు.రైల్వే ప్రైవేటీకరణ బిఎస్ఎన్ఎల్ రైతు వ్యతిరేక ఆర్డినెన్స్ మూడు బిల్లులు స్వేచ్ఛా మార్కెట్ పేరుతో ప్రైవేటీకరణ అమలు పరుస్తూ ఉద్యోగ ఉపాధి కల్పించకుండా సంస్కరణలు చేపట్టిందన్నారు. వెంటనే ఈ బిల్లులు ఇప్పటికైనా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ పేరుతో ప్రజలపై భారం వేసిందన్నారు.కోట్ల రూపాయలు లాభాలార్జించే ప్రయత్నాల్లో భాగమని అన్నారు. వెంటనే ఎల్ ఆర్ ఎస్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.స్వాతంత్రానికి పూర్వం స్వాతంత్రం వచ్చాక కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు చేపట్టిందన్నారు.మొదటిసారి దేశంలో ఎన్నికలు జరిగాక పార్లమెంటులో 1950లో కమ్యూనిస్టు పార్టీ ప్రతిపక్షంలో ఉన్నట్లు తెలిపారు.కాలక్రమంలో పెట్టుబడిదారీ భూస్వామ్య దార్ల ఉమ్మడి ప్రయోజనాల కోసం కమ్యూనిస్టు పార్టీలను ఎదగనివ్వలేదన్నారు.కమ్యూనిస్టు పార్టీ చరిత్రను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చాక ప్రజలను టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.ప్రజా సంక్షేమం పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు.కమ్యూనిస్టు పార్టీల ఉద్యమ ఫలితంగా రాష్ట్రంలో భూ పంపిణీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఉచిత విద్యుత్ సంక్షేమ కార్యక్రమాలు పోరాటాల ఫలితంగా వచ్చాయన్నారు. రానున్న కాలంలో పార్టీ ప్రజా పునాదిని పెంచుకొని గ్రామీణ స్థాయి నుంచి పార్టీ బలపడాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జహంగీర్ మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాలతో రైతాంగం పూర్తిగా నష్టపోయిందని అన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వరికి ఎకరానికి 25,000 రూపాయలు పత్తికి 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రైతులకు రావలసిన పంట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.వర్షాల కారణంగా జిల్లాలో అనేక గ్రామాల్లో రోడ్లన్నీ ధ్వంసమయ్యాయని వాటికి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,దోనూరి నర్సిరెడ్డి,బట్టుపల్లి అనురాధ సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి,రొడ్డ అంజయ్య, దానరి పాండు,కోమటిరెడ్డి చంద్రారెడ్డి,జల్లెల పెంటయ్య,బూర్గు కృష్ణారెడ్డి, బొల్ల యాదగిరి,అనగంటి వెంకటేష్ మండల నాయకులు కూర శ్రీనివాస్,తుర్కపల్లి సురేందర్, మొగిలిపాక గోపాల్,చీరిక శ్రీశైలం రెడ్డి,కొండే కిష్టయ్య,కలుకూరి రామచందర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి,గర్దాస్ గర్దాస్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.


## కామ్రేడ్ గుండా మల్లేష్ మరణం
## వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 20, ప్రజా పాలన :మాజీ ఎమ్మెల్యే, సిపిఐ నాయకులు కామ్రేడ్ గుండా మల్లేష్ మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు అని తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక నాయకులు పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక,తెలంగాణ సింగరేణి రిట్కైర్డ్ మెంట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గుండ మల్లేష్ సంతాప సభ ఏర్పాటు చేసి ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. అనారోగ్యంతో మరణించిన ప్రముఖ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రజల ఆదరణతో 4 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో అసెంబ్లీ లో సిపిఐ ప్రతి పక్ష నాయకుడిగా పని చేశారని గుర్తుచేసుకున్నారు. ముందు గుండా మల్లేష్ చిత్ర పటానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ మల్లేష్ మరణం పీడిత ప్రజలకు, సింగరేణి కార్మికులకు తెలంగాణ రాష్ట్రానికి వామపక్ష ఉద్యమాలకు తీవ్ర లోటని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆత్మ శాంతించాలని 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, తెలంగాణ సింగరేణి రిట్కైర్డ్ మెంట్ కార్మిక సంఘం అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, నాయకులు రాజిరెడ్డి, చిప్ప రామస్వామి, బోసు, ఏ. రాజేశం, లింగయ్య, బి. దామోదర్, మామిడాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఏఎన్ఎమ్ ద్విచక్ర వాహనం కలిగి ఉండాలి

**ప్రాజెక్టు అధికారి సతీష్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 20, ప్రజా పాలన:ప్రతి ఏఎన్ఎం ద్విచక్రవాహం కలిగి ఉండాలని ప్రాజెక్టు రెక్కలు ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ సతీష్ తెలిపారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు హెచ్ డి ఎఫ్ సి ఆధ్వర్యంలో "ప్రాజెక్టు రెక్కలు" కార్యక్రమం కింద ప్రతి ఏఎన్ఎం కు ద్విచక్ర వాహనం కల్పించే ఉద్దేశంతో అందించే సబ్సిడీ మొత్తానికి సంబంధించి మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయంలో నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్క ఏఎన్ఎం వాహనం ఉండాలనే సంకల్పంతో ''ప్రాజెక్టు రెక్కలు'' అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని అన్నారు. సొంత వాహనం ఉండడం వల్ల ప్రజలకు నాణ్యమైన వేగవంతమైన సేవలు అందించవచ్చు అన్నారు. దీని ద్వారా హెచ్డిఎఫ్సి బ్యాంకు సౌజన్యంతో 15 వేల రూపాయలు సబ్సిడీ వస్తుందన్నారు. ఏఎన్ఎంలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మంగళవారం చేపట్టిన కార్యక్రమంలో మొత్తం 62 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ అధికారులు శ్రీనివాస్, నవీన్, ఏలియా, శివ తదితరులు పాల్గొన్నారు.

## షిర్డిహిల్స్ రోడ్డును బాగు చేయాలని కార్పొరేటర్‌కు వినతి



కుత్బుల్లాపూర్,(ప్రజాపాలన): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని షిర్డిహిల్స్‌లో పూర్తిగా దెబ్బతిన ప్రధాన రహదారిని బాగు చేయాలని కోరుతూ బస్తీ వాసులు మంగళవారం స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్‌గృహకల్ప నుంచి ఆల్విన్‌కాలనీ వెళ్లే వాహనదారులు దెబ్బతిన రహదారిపై రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయనకు తెలిపారు. దీంతో స్పందించిన కార్పొరేటర్ సర్కిల్ అధికారులతో మాట్లాడి సుమారు రూ.26 లక్షలతో ఎస్టిమేషన్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కొలుకుల జైహింద్, వార్డు కమిటీ సభ్యులు బండ మహేందర్, నాయకులు సంపత్, విజయ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. - భారీ వర్షాల కారణంగా వ్యాధులు ప్రభలకుండ జీహెచ్ఎంసీ అధికారులు జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దూంనగర్‌లో చేపడుతున్న శానిటేషన్ పనులను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కొలుకుల జైహింద్, వార్డు కమిటీ సభ్యులు బండ మహేందర్, నాయకులు బుజ్జి లింగం, సంపత్, రాజు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కుత్బుల్లాపూర్,(ప్రజాపాలన): సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని రాజీవ్‌గృహకల్పలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాధులు ప్రభలకుండ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎత్తరి మారయ్య, బండ మహేందర్, గూడ సంతోష్, ప్రభాకర్, గంగా సంతోష్, వనం శ్రీను, రంజాన్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ప్రభుత్వం అండ



కుత్బుల్లాపూర్,(ప్రజాపాలన): భారీ వర్షాల కారణంగా వరద ముంపుకు గురైన బాధితులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని చింతల్ డివిజన్ కార్పొరేటర్ రశీదాబేగం రఫీ అన్నారు. మంగళవారం చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్, ధోభిఘాట్‌లలో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వరద బాధితులకు సీఎం కెసిఆర్ ప్రభుత్వం అందజేసిన రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు మహమ్మద్‌రఫీ, కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి.లక్ష్మారెడ్డి, సూపరిండెంట్ నారాయణరావు, డీఈ రాంచందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది



కుత్బుల్లాపూర్,(ప్రజాపాలన): వరద ముంపు ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందవద్దని, వారిని తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. మంగళవారం చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్‌లో వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమానికి ఆయనతో పాటు స్థానిక కార్పొరేటర్ రశీదాబేగం రఫీ పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కురుస్తున్న వర్షాల కారణంగా ఇబ్బందులు పడుతున్న వారికి టీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆకలితో ఏ ఒక్కరు అలమటించకూడదనే ఉద్దేశ్యంతో నిత్యావసర సరుకులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు మహమ్మద్‌రఫీ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి.లక్ష్మారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



వలిగొండ ప్రజాపాలన మండల కేంద్రానికి చెందిన ఎమ్మె చంద్రశేఖర్ రోడ్డు ప్రమాదానికి గురికావడంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అతనికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును పట్టణ కమిటి అధ్యక్షుడు అయిటిపాముల రవీంద్ర మంగళవారం బాధితునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి ప్రధాన కార్యదర్శి మామిడ్ల రత్నయ్య ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు ఎడవెల్లి శాంతికుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలేపాక సత్యనారాయణ,భిక్షపతి,మైసోళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి రైతాంగాన్ని ఆదుకోండి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు ను కోరిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాణావత్ భీముడు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం, అక్టోబర్ 20 ప్రజాపాలన :** అన్నపురెడ్డిపల్లి మండలంలో ఇటీవల విస్తారంగా కురిసిన వర్షాలకు వందలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది అని మండలంలోని గిరిజన, గిరిజనేతర, సన్నకారు రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో, రైతాంగం యొక్క కష్టనష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు జిల్లా అడిషనల్ కలెక్టర్ కర్నాటి. వెంకటేశ్వర్లు ను అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాణావత్ భీముడు జిల్లా కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి మండలంలో వాటిల్లిన పంట నష్టాన్ని ఆయనకు వివరించారు. అకాల వర్షానికి సుమారు వందల ఎకరాల్లో వరి, పత్తి, మిరప అరటి, పంటలు బాగా దెబ్బతిన్నాయని, 680 ఎకరాల్లో వరి, 100 ఎకరాల్లో పత్తి, 60 ఎకరాల్లో మిర్చి పంటలు పూర్తిస్థాయిలో నాశనం అయ్యాయని పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని,



పత్తి చేతికొచ్చే సమయంలో కాయలు వర్షానికి నల్లబడి దూదిలో ఉన్న గింజలు మొలకెత్తి పత్తి తీసే పరిస్థితి కూడా లేదని, కౌలు చేసిన రైతు అప్పులు తెచ్చి మరి సాగు చేసి అప్పుల తీర్చే పరిస్థితి లేక రైతులు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, నష్టపోయిన రైతుల జాబితాను నివేదికను తయారుచేసి త్వరితగతిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు . వరదల కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకోవాలని అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాణావత్ భీముడు డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ చెరువుల పంటపొలాలు నీటమునిగాయి గ్రామ పంచాయితీ పరిధిలోని పలు గ్రామాలలో వరదల వలన నష్టపోయిన వరి చేలను , పంటపొలాలను, పత్తి పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. వరదలు ఎక్కువ రావడంతో సమీపంలోని పంట చేలు నీట మినిగిపోయినట్టు చెప్పారు. పంట చేతికి వచ్చే సమయంలో వరద పంటను ముంచెత్తడంతో రైతులు తీవ్రంగా నష్టపోయినట్టు చెప్పారు. ఎకరానికి రూ.30 నుండి 40 వేల వరకు పెట్టుబడులు పెట్టిన రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నట్టు చెప్పారు.మరి కొందరు రైతులకు చెందిన పైప్ లైన్లు ,మోటార్లు ,వైర్లు కూడా వరదల్లో కొట్టుకొని పోయినట్లు చెప్పారు. ఫలితంగా ఒకొక్కరు సుమారు రూ.50 వేల వరకు నష్టపోయినట్టు చెప్పారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్,ధరణి పనులను నిలిపివేసి ,గ్రామాల వారిగా పంట నష్టం అంచనాలు వేసి ప్రతి రైతును ఆదుకోవాలని కోరారు. ఎస్సై ,ఎస్టీ ,బీసీ రైతులకు ఆయా కార్పొరేషన్‌ల నుండి ఉచితంగా పైప్ లు ,మోటార్లను పంపిణీ చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి మండల పరిధిలో పంటలు నష్టపోయిన గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాణావత్ భీముడు, కాంగ్రెస్ నాయకులతో కలసి పంటలను పరిశీలించి, ప్రభుత్వం ద్వారా తడిచిన పంటలను కొనే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తడిచి మొలకెత్తిన పంటను ప్రభుత్వం కోనే విధంగా చర్యలు చెపట్టాలని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట భీమా పథకం వర్తింపజేయాలని అన్నారు. రైతులు పండించి అన్ని పంటలకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతన్నకు వర్షం రూపంలో కష్టం వచ్చిందని పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం లోని అన్నపురెడ్డిపల్లి మండలంలోమరో పదిరోజుల్లో చేతికి అందివస్తుందనుకున్న పంట నష్టపోవటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితులలోఉన్నారన్నారు. రెవెన్యూ యంత్రాంగం ఇప్పటివరకూ గ్రామ స్థాయిలో పంట నష్టం అంచనా వివరాలు సేకరించకపోవటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతీ రైతుకు పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకు జిల్లా అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు అని నష్టపోయిన రైతులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరుపున న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

## సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రభుత్వం పెద్ద పీట

### 31వ వార్డు కౌన్సిలర్ మాలె గాయత్రి లక్ష్మణ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 ( ప్రజాపాలన) :** టిఆర్ఎస్ ప్రభుత్వం సంస్కృతీ సాంప్రదాయాలకు పెద్ద పీట వేస్తుందని 31వ వార్డు కౌన్సిలర్ మాలె గాయత్రీ లక్ష్మణ్ కొనియాడారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 31వ వార్డులో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కౌన్సిలర్ గాయత్రీ మాట్లాడుతూ.. బతుకమ్మ, దసరా ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ఆడపడుచులకు చీరలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీరను అందజేస్తామని పేర్కొన్నారు. మనస్సుకు నచ్చిన రంగు రంగుల డిజైన్ల చీరలు అందంగా ఉన్నాయని ప్రశంసించారు. చేనేత కుటుంబాల ఆర్థిక దుర్భర స్థితిని గట్టెక్కించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మనస్సుతో ముందుకు వచ్చిందని అన్నారు. దేశంలో ఎక్కడా కూడా ఇలాంటి కార్యక్రమం ఉన్నట్లు నా దృష్టికి రాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చిట్యాల అనంత్ రెడ్డి, తోకల కృష్ణారెడ్డి, కుమ్మర్పల్లి గోపాల్ ముదిరాజ్, వికారాబాద్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కామారెడ్డి గూడ సర్పంచ్ సామల పురుషోత్తం రెడ్డి, అగ్రమాది సందీప్ గుప్త, ప్యాట గిరీష్ కొఠారి, వార్డు మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జిల్లాలో బతుకమ్మ సంబురాలు

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు పెద్ది పుణ్యవతి అంజన్న



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 ( ప్రజాపాలన) :** తెలంగాణ జాగృతి ఆద్వర్యంలో జిల్లాలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు పెద్ది పుణ్యవతి అంజన్న తెలిపారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అడపడుచులందరూ బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. అందులో భాగంగానే కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన పండుగకు ముఖ్య అతిధిగా పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. ఈ పండుగను ఈ రోజు ప్రపంచం అంతటా జరుపుకోవడానికి కారణం కల్వకుంట్ల కవిత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు అని అన్నారు. నవరాత్రులు నిష్టతో ఉండి తీరొక్క పూలతో బొడ్డెమ్మను అలంకరించి పువ్వులను పూజించే ప్రత్యేకమైన పండుగని కొనియాడారు. తొమ్మిది రోజులు తొమ్మిది రకాల బతుకమ్మలను పూజిస్తారని పేర్కొన్నారు. ఇంత గొప్ప సంస్కృతి తెలంగాణకే గర్వకారణమని వివరించారు. భవిష్యత్తులో ప్రతి మహిళ బాధ్యతగా ప్రతి ఇంట్లో బతుకమ్మను ఏర్పాటు చేసి పూజించే విధంగా చేస్తామని భరోసా కల్పించారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల భక్తితో పాటు మహిళల మధ్య చైతన్యం వస్తుందని అన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలుకూరి రమేష్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల ప్రజా పాలన న్యూస్ :** జూలూరుపాడు లో మంగళవారం భారత జనతా పార్టీ మండల సమావేశం జూలూరుపాడు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు సిరిపురపు ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మండల ఇన్చార్జ్ డాక్టర్ అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టభద్రులు అందరూ కూడా నవంబర్ 6 తేదీ లోపు కొత్త ఓటరు నమోదు చేసుకోవాలని, ఓటరు నమోదు కొరకు బిజెపి కార్యకర్తలు అందరూ పాల్గొనాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలుకూరి రమేష్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెరాస ఓడిపోవడం ఖాయమని తెలిసి కెసిఆర్ కు భయం పట్టుకుందని ఆయన చెప్పారు. నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని, తెలంగాణ రాష్ట్రం వస్తే ఇంటికొక ఉద్యోగం ఇస్తానని అని చెప్పిన కేసీఆర్, అలాగే ప్రభుత్వ ఉపాధ్యాయులకు పీ ఆర్ సి ఇస్తానని, లాక్‌డౌన్ సమయంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల పరిస్థితి దారుణంగా ఉన్న స్థితిలో ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూసిన ప్రభుత్వం వారు పట్టించుకోలేదని, ప్రభుత్వం ఏ రకంగా వారి వద్ద ఎమ్మెల్సీ ఓట్లు అడుగుతుందని ఆయన ఎద్దేవా చేశారు. నిరుద్యోగులు ప్రైవేట్ ప్రభుత్వ ఉపాధ్యాయులు నల్గొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి పార్టీ తరఫున బరిలో ఉన్న వ్యక్తిని భారీ మెజార్టీతో గెలిపించి తెరాస ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కోశాధికారి నున్న రమేష్, మాదినేని సతీష్, రవి, బానోత్ మోహన్, కిరణ్, సోమయ్య, నరేష్, సుబ్బు, గోపాల్ రావు, సత్యనారాయణ, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కవిత పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు పెద్దలు పాల్గొనడం జరిగింది.



## పెద్దమల్ల కుసుమాంబ బతుకమ్మకు యాభై ఏళ్ళు



**భద్రాద్రికొత్తగూడెం ప్రజా పాలన న్యూస్ :** సుజాతనగర్ గ్రామపంచాయతీ కేశవాపురం ఏరియా చింతలపూడి వారి ఆడబిడ్డ కుసుమాంబ పెద్దమళ్ల వారి కోడలుగా అడుగు పెట్టి కూడా తన చిన్నతనం నుంచి బతుకమ్మ పండుగ చేస్తూ ఆట ఆడుతూ పాటలు పాడుతూ యాభై సంవత్సరాల నుంచి కూడా తీరొక్క పూలు తీసుకొచ్చి అందాల బతుకమ్మను తయారు చేసుకుంటు పువ్వుల పండుగ జరుపుకుంటుంది తొమిది రోజులు గవరమ్మను కొలుస్తామని అన్నారు తను జీవితకాలం బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకుంటానని తమ స్నేహితుల తో ప్రామాణం చేసుకున్న విషయం ఆమె గుర్తు చేసుకున్నారు ఈ రోజు బతుకమ్మ పండుగను తెలంగాణ ప్రభుత్వం గుర్తించడం ఆనందంగా ఉందని కుసుమాంబ అన్నారు

## ప్రతి ఒక్కరు డిజిటల్ లావాదేవీల పై అవగాహన కలిగి ఉండాలి

**మధిర, అక్టోబర్ 20, ప్రజాపాలన :** ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని నాబార్డ్ అధికారి వెంకటేశ్వర్లు రూరల్ ఎస్ఐ రమేష్ పేర్కొన్నారు. ఈరోజు సిద్దినేని గూడెం సొసైటీలో నాబార్డ్ వారి సౌజన్యంతో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వారి ఆధ్వర్యంలో రైతులకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అధికారి వెంకటేశ్వర్లు మధిర రూరల్ ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని రూపే ద్వారా లావాదేవీలు నడపాలని వారు తెలిపారు అదేవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దినేని గూడెం సొసైటీ చైర్మన్ కటికల సీతారామరెడ్డి, మేనేజర్ మధులిక, సీఈవో శ్రీను రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఐటీ సీటు సాధించిన రేచిని విద్యార్థిని అభినందించిన మండల విద్యాధికారి

**బెల్లంపల్లి (ప్రజాపాలన) :** తాండూర్ మండలం లోని రేచిని జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని అయిన పులబోయిన శిరీష బాసర ట్రిపుల్ ఐటీ లో ఓపెన్ కేటగిరీలో సీటు సాధించినట్లు తాండూరు మండల విద్యాధికారి వాసాలప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయమే జీవనాధారంగా కొనసాగుతున్న మా కుటుంబం నుంచి తన కూతురి తెలివితేటలతో ఈ సీటు సాధించడం ఎంతో గర్వంగా ఉందని సంతోషంగా ఉందని విద్యార్థిని తండ్రి పులబోయిన భూమేష్ తన ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది. సీటు సాధిం చిన విద్యార్థిని కి గ్రామ ప్రజలు పాఠశాల ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.



## బాసర ఐఐఐటిలో సీటు సాధించిన నిరుపేద విద్యార్థి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం ప్రజా పాలన న్యూస్.** జూలూరుపాడు మండల కేంద్రంలోని పడమటి నర్సాపురం ప్రభుత్వ పాఠశాలలో 2019 -20 సంవత్సరంలో పదవ తరగతి చదివిన మూడ్ దేవీలాల్ అనే విద్యార్థి బాసర ఐఐఐటీ లో సీటు సాధించడం జరిగింది. ఈ విద్యార్థిది కొమ్ముగూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం. తల్లిదండ్రులు మూడ్ చిన్న, సరోజ. విద్యార్థికి ఐఐటి లో సీటు వచ్చింది అనే విషయం తెలిసిన గ్రామస్తులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు శుభ్రత పాటించాలి

*...బండి ప్రభాకర్ యాదవ్*



**బెల్లంపల్లి (ప్రజా పాలన) :** బెల్లంపల్లి మున్సిపాలిటీ 13వ వార్డు లోని కాల్ టెక్స్ ఏరియాలోప్రజలు ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని ప్రతి ఒక్కరు చెట్లను నాటండి 13 వ వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ అన్నారు. సోమవారం రోజున బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని కాల్టెక్స్ ఏరియా లో నీ ఓవర్ బ్రిడ్జి కింద ఉన్నటువంటి డివైడర్ లోపల పట్టణ ప్రగతి లో భాగంగా లక్షా 25 వేల రూపాయలతో చెట్లను పెంచడం కార్యక్రమం చేపట్టిన వార్డ్ కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్లీడర్ బండి ప్రభాకర్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎన్ ఎస్ యు ఐ ఆదర్శ్.ఎండి ఈసా .చింతల శ్రీనివాస్ గౌడ్ ప్రభాకర్ మేకల వెంకటేష్ మొయినుద్దీన్ బండి లక్ష్మణ్ ఉమామహేశ్వర్ సుద్దాల శ్రీను లక్ష్మణ్ సింగ్ ఠాకూర్ నరేష్ శ్రీను మహేశ్వర్ రెడ్డి పి కృష్ణ శేఖర్ ఎం వెంకటేష్ శ్రీనాథ్ గాడ్ సన్ అవినాష్ వినేష్ సాయి

# ఖాకీ బట్టల వెనుక మెత్తని మనసు ఉంటుంది

### రామగుండం సిపి వి. నారాయణ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 20 ప్రజా పాలన :** కాకీ బట్టలు వేసుకున్న వారు కఠినాత్ములు కాదని ఆ యూనిఫాం వెనుక మెత్తని మనసు కూడా ఉంటుందని రామగుండం పోలీస్ కమిషనర్ వి. సత్యనారాయణ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగామంచిర్యాల డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ఎఫ్సిఎ ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని



ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో రక్తం ఇవ్వడానికి రామగుండం పోలీస్ వారు సిద్ధంగా ఉంటారన్నారు. తలసిమియా, కిడ్నీ వ్యాధి బాధితుల కోసం బ్లడ్ కోసం ఈ రక్త నిలువలు వినియోగించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలీస్ విధి నిర్వహణలో ప్రజలకు రక్షణ కల్పిస్తూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వీరోచితంగా సంఘ విద్రోహక శక్తులను ఎదుర్కొన్న పోలీస్ అమరుల త్యాగాలను స్మరించుకోవాలని సూచించారు. పేద ప్రజలు, బాధితులకు సత్వర న్యాయం అందించడం, ధర్మం పక్షాన నిలిచి మెరుగైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేసినప్పుడే అమరుల త్యాగానికి నిజమైన నివాళి అని తెలిపారు. రక్తదానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని తద్వార ఆ వ్యక్తి కుటుంబం నిలుస్తుందని చెప్పారు. రక్తదానం ఎంతో గొప్పదని, రక్తదానం చేయడం ద్వారా శరీరంలో తిరిగి కొత్త రక్తం ఉత్పత్తి కావడవే కాకుండా మంరింత ఆరోగ్యవంతులుగా ఉండవచ్చుని,ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి 6 నెలలకొకసారి రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి మంచిర్యాల ఇంచార్జి ఏసిపి జి. నరేందర్, మంచిర్యాల పట్టణ సీఐ ముత్తి లింగయ్య, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ మంచిర్యాల పట్టణ సైలు ప్రవీణ్ కుమార్ మారుతి రాజమౌళి గౌడ్, ట్రాఫిక్ ఎస్ఐ లు వినోద్, శివ కేశవులు, సురేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రులు అందరూ తప్పనిసరిగా ఓటును నమోదు చేసుకోవాలి

### సిపిఐ పట్టణ కార్యదర్శి రవిబాబు



**మధిర, అక్టోబర్ 20, ప్రజాపాలన :** త్వరలో జరగనున్న వరంగల్ నల్గొండ ఖమ్మం నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మధిర పట్టణం, మండలంలోని పట్టభద్రులు అందరూ తప్పనిసరిగా ఓటును నమోదు చేసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మధిర లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం లో ప్రశ్నించే గొంతుకలను నిర్ధాక్షిణ్యంగా అణగదొక్కే విధంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలోని అధికార టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. నిరుద్యోగులైనా, ఉద్యోగులైనా, రైతులైనా, కార్మికులైనా, వైద్యులైనా, వైద్యసిబ్బంది అయినా, విద్యార్థులైనా, విద్యార్థుల తల్లి తండ్రులైనా ఎవరైనాగాని వారి సమస్యలను పరిష్కరించాలని ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తే నిర్ధాక్షిణ్యంగా అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలూ లాఠీచార్జిల ద్వారా ప్రశ్నించేవారిని అణగదొక్కుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందువలన మేధావులైన మధిర ప్రాంతంలోని పట్టభద్రులందరూ ఓటును నవంబర్ 6 వ తేదీలోగా నమోదు చేసుకోవాలని, త్వరలో జరగనున్న ఎంఎల్సీ ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో ఈ నిరంకుశ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని రవిబాబు విజ్ఞప్తి చేశారు.

## ఆలయానికి ఆర్థిక సాయం చేసిన ఆకుల మహేందర్



**మేడిపల్లి, అక్టోబర్ 20 (ప్రజాపాలన) :** ఉప్పల్ విజయపురి కాలనీలోని ఉప్పలమ్మ ఆలయానికి టీఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్ ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. ప్రజలు కరోనా నిబంధనలు పాటిస్తే దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, ప్రవీణ్ కుమార్, మాధవ్ రెడ్డి, దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన కార్పొరేటర్లు



**మేడిపల్లి, అక్టోబర్ 20 (ప్రజాపాలన) :** దసరా పండగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బతుకమ్మ చీరలను బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్లలో 1,3వ డివిజన్ల కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్ మరియు కో ఆప్షన్ సభ్యులు బ్రహ్మం లు మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగను కరోనా నిబంధనలు పాటిస్తూ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కొత్త విక్రమ్ గౌడ్, మేకల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్ ఫౌండేషన్ వారు వరద బాధితులకు ఫుడ్ పంపిణీ

**బాలాపూర్ : ప్రజాపాలన :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకర్గ లోనీ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లెనిన్ నగర్ లో భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలలో వున్న ప్రజలకు ఏమీ తోచని స్థితిలో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తన వంతు సహాయంగా ఆర్ట్ ఫౌండేషన్ సహకారంతో మూడు వందల మందికి ఫుడ్ ప్యాకెట్స్ మరియు బ్లాంకెట్స్ లు వరద బాధితులకు అందజేశారు ఆర్ట్ ఫౌండేషన్ సభ్యులు తీగల త్రిష మాట్లాడుతూ లేనిననగర్ లో వర్షం నీటి తో మునిగిపోవడం బాధాకరం. ఎన్ ఎస్ ఎస్ నేషనల్ సర్వీస్ స్కీం వాలంటీర్స్ సభ్యులందరికీ మరియు మా టీం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలంగాణలో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |


# పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచండి

### రామగుండం సిపి వి. సత్యనారాయణ



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 ప్రజా పాలన :** పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ వి. సత్యనారాయణ నూతనంగా విధుల్లో చేరిన మహిళా కానిస్టేబుల్ లకు సూచించారు. తొమ్మిది నెలల శిక్షణను ముగించుకొని నూతన ఉత్సాహముతో 26 మంది మహిళ పోలీసు కానిస్టేబుల్ సిబ్బంది మంగళవారం రిపోర్ట్ చేయడము జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భముగా సీపీ వారి యొక్క వివరాలను తెలుసుకొన్నారు. ఉద్యోగము సాధించి 9 నెలల శిక్షణను పూర్తి చేసుకొని మీ సేవలను ప్రజలకు పోలీసు శాఖకు అంధించుటకు కొరకు జిల్లా కు వచ్చినందుకు చాలా సంతోషముగా ఉందని పేర్కొన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా విధులు నిర్వహించాలని వారిని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఇంచార్జి ఏసిపి జి నరేందర్, పట్టణ సీఐ ముత్తి లింగయ్య,మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ధరణి యాప్‌లో ఆస్తుల వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 ( ప్రజాపాలన) :** ధరణి యాప్ లో తన ఆస్తుల వివరాలు నమోదు చేసుకున్న వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్. మంగళవారం మునిసిపల్ సిబ్బంది ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఆస్తుల వివరాలను ఆప్‌లో నమోదు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రజలు తమ స్థిరాస్తుల వివరాలను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆస్తులపై ప్రజలకు హక్కు, వాటికి భద్రత కల్పించేందుకు ప్రతి కుటుంబ స్థిరా స్తుల వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు, పట్టణాలలో ప్రాపర్టీల నమోదు దేశంలోనే మొట్ట మొదటి అతి పెద్ద ప్రయత్నం అని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టిన స్థిరాస్తుల నమోదు ప్రక్రియ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని కొనియాడారు.

## ప్రైవేట్ బోధన సిబ్బందిని ఆదుకోండి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 ( ప్రజాపాలన) :** ప్రైవేట్ బోధన సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంతో ఆలోచించి ఆదుకోవాలని జిల్లా ఉపాధ్యక్షుడు కెపి రాజు తెలిపారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న బిజెవైఎం కార్యకర్తలను పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేసినందుకు మంగళవారం ఎన్టీఆర్ కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు టీచర్లను, లెక్చరర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బిజెవైఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు శాంతియుతంగా ధర్నా చేస్తున్న కార్యకర్తలపై, అకారణంగా పోలీసులు అత్యుత్సాహంతో దాడి చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో పోలీసుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని వివరించారు. దాడి చేసిన పోలీసులపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కేసీఆర్ దిష్టిబొమ్మను అంటించ బోతుండగా స్పాట్ లో ఉన్న పోలీసులు వారిని అడ్డుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వివేకానంద్ రెడ్డి , బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పు రాజేందర్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బుస్స శ్రీకాంత్, యువ నాయకులు చిట్యాల సాయి చరణ్ రెడ్డి, రవితేజ గుప్తా, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఖాయం

### -బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలుకూరి రమేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరు పాడు మండలం, అక్టోబర్ 20, ప్రజాపాలన :** జూలూరుపాడు గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మండల ఇంచార్జ్ డాక్టర్ అరుణ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టభద్రులు అందరూ కూడా నవంబరు ఆరో తారీకు లోపు లో కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని , ఓటర్ నమోదు కొరకు బిజెపి కార్యకర్తలందరూ పాల్గొనాలి అని అన్నారు, ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలుకూరి రమేష్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని చెప్పి కెసిఆర్‌కు భయం పట్టుకుంది, ఎందుకంటే డిగ్రీ పూర్తయిన విద్యార్థులుకు నిరుద్యోగ భృతి నెలకు మూడు వేల రూపాయల చొప్పున ఇస్తానని చెప్పి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఇంతవరకు ఇవ్వలేదు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెం టనే ఇంటి కొక ఉద్యోగం ఇస్తానని చెప్పి ఇప్పుడు మాట తప్పినాడు, నిరుద్యోగులు వ్యవసాయ కూలి పనులకు పోతున్నారు, వారు కనీసం ఉంటానికి ఇల్లు కూడా లేదు అలాంటి వారికి కనీసం రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు కూడా కట్టించి ఇవ్వలేదు, కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇచ్చినా కూడా ఇల్లు కట్టడం చేతగాని ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం, కావున బిజెపి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చెప్పి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలుకూరి రమేష్ పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి నున్న రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, భూక్యా రాజేష్, మాదినేను సతీష్, ఊర్ల బెట్టి రవి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు భూక్య కవిత, భూక్యా రమేష్, సోడా దేవి, బానోత్ మోహన్, కంచి సోమయ్య, జేష్ఠ నరేష్, సిరిపురపు గోపాలరావు, పుల్లారావు, కిరణ్, వందనపు సుబ్బు, కొమ్మినేని సత్యనారాయణ,బిజెపి మండల నాయకులు పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొమరం భీం కాలనీలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 20 (ప్రజాపాలన) :** లక్ష్మీదేవి పల్లి మండలం కొమరం భీమ్ కాలనీ లో కొలువై ఉన్న శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో నాలుగోవ రోజు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలులో భాగంగా అమ్మవారు లలితా పరమేశ్వరీ దేవీ అవతారం లో భక్తులకు దర్శనం ఇచ్చినారు. ఈ కార్యక్రమాలు ఆలయ ధర్మకర్తలు పోడియం బాలరాజు, జ్యోష్ణ దంపతుల, కుంజా భిక్షమయ్య, రమణి, కొమరం వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి, అమ్మవారి ప్రత్యేక అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలకు ఆలయ కమిటీ ప్రచార కార్యదర్శి, పోలెబోయిన. వెంకటేశ్వర్లు, స్వర్ణలత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు, భక్తులు ముడిగ ఎర్రయ్య, జానకి, కొమరవెంకటేశ్వర్లు.ఆదిలక్ష్మి, పూనెం ధనకోటి, స్వరూప, మడకం వీరరాజు, విజయ, తోలెం వెంకటేశ్వర్లు, అమృతమ్మ, కట్టం. వీరేష్ కుమార్, నాగలక్ష్మి, వాసం .రాంబాబు,వెంకటలక్ష్మి, కుంజా సమ్మయ్య అనసూర్య, కోర్స రామారావు, భద్రమ్మ, చీమల అచ్చయ్య, జయంతి, వాసం కాంతారావు, పేండేకట్ల శేఖర్ చీదర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో ఆకస్మిక పర్యటన : డైరక్టర్ డి. సత్యనారాయణరావు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్20 (ప్రజాపాలన) :** సింగరేణి సంస్థ డైరక్టర్ డి.సత్యనారాయణ రావు రాత్రి 8.00 గంటలకు కొత్తగూడెం ఏరియా లోని 3 ఇంక్ల యిన్ బంగ్లొస్ ప్రాంతం లో ఆకస్మిక పర్యటన చేసి లైటింగ్ మరియు సేఫ్టీని తనిఖీ చేశారు. ఈ సంధర్భముగా డైరక్టర్ (డి.సత్యనారాయణ రావు 3 ఇంక్లయిన్ బంగ్లొస్ మరియు కొత్తగూడెం ఏరి యా కాలనీలలో లైటింగ్ వ్యవస్థను మెరుగు పరచమని సంబంధిత అధికారు లకు ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమములో జిఎం స్టోర్స్ శ్రీనివాస్, జిఎం ట్రాన్స్పోర్ట్ ఎన్.దామోదర రావు, కొత్తగూడెం ఏరియా ఇంజనీర్ రఘురామి రెడ్డి, ఎస్ఈ స్టోర్స్ రత్న ప్రకాశ్, ఎస్ఈ(ఈ&ఎం) ఏరియా వర్క్ షాప్ శ్రీకాంత్, ఈఈ అనిల్ మరియు ఇతర ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్లు ప్రమాదకరంగా మారిన పట్టించుకోని ఆర్&బి శాఖ





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / జూలూరుపాడు మండలం, ప్రజా పాలన న్యూస్ :** జూలూరుపాడు మండల పరిధిలో గల వెంగన్న పాలెం నుండి గుండెపుడి గ్రామ మధ్యలో జూలూరుపాడు చంద్రుగొండ రహదారి వర్షాకాలం ముందు నుండే ఇక్కడ రోడ్లు గుంటలుగా మారి నీళ్లు నిలుస్తున్నాయి, వేగంగా వచ్చిన వాహనదారులు నీళ్లలోనే గుంతల గుర్తించే అవకాశం లేక ప్రమాదాల బారిన పడ్డారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు రోడ్డు దెబ్బతిని ప్రమాదకరంగా మారిన ఆర్ అండ్ బి శాఖ పట్టించుకోవడంలేదని వాహనదారులు పేర్కొన్నారు.


## బంతి సాగుకు తుఫాన్‌తో తీవ్ర నష్టం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా పాలన న్యూస్ :** బంతి సాగు చేస్తున్న రైతులకు ఓ పక్క కరోనాతోపాటు మరోపక్క తీవ్ర తుఫాను కారణంగా నష్టాలు వస్తున్నాయని కాలానుగుణంగా బంతి సాగు చేస్తున్న రైతులు వరుస తుఫాన్ల కారణంగా నష్టం వాటిల్లిందని బంతి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నరైతులకు ఈ సంవత్సరం నిరాశ మిగిలింది అని చెప్పవచ్చు వర్షాలు అధికంగా రావడంతో బంతి తోట లో నీరు నిలిచి మొక్కలు చనిపోతున్నాయని కొత్తగా బంతి నారుతీసుకురావాలంటే అధిక ధరలు చెబుతున్నారని ఇప్పటికే ఎకరానికి 20 నుంచి 30 వేల పెట్టుబడి పెట్టామని జూలూరుపాడు లో బంతి సాగు చేస్తున్నరైతులు చెప్పారు కరోనా కారణంగా పూజా కార్యక్రమాలు పరిమితంగా చేసుకోమని ప్రభుత్వం చెప్పడం వల్ల బంతిపూల ఉపయోగం తగ్గిందని బంతి తోట కు నష్టం జరగడంతో దిగుమతి చేసుకోవాల్సి వస్తుందని అందువల్ల పూల రేట్లు ఎక్కువగా పెరిగాయని దిగు దిగు మతులు పైన ఆధారపడాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు దిగుమతులు కారణంగా బంతి కిలో ధర 150 రూపాయలు పైచిలుకే ఉంటుందని గిరాకి లేక నష్టం కూడా వస్తుందని చెబుతున్నారు.



# పవర్ స్టార్ ఓకే చేస్తున్న సినిమాల వెనుక అసలు రహస్యం ఇదే...!



'రెండు పడవల మీద ప్రయాణం సజావుగా సాగదు' అనే నానుడి ఎప్పటినుంచో వింటూ ఉన్నాం. ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రెండు పడవల మీద ప్రయాణం చేయాలని నిర్ణయించుకున్నారు. ఒకవైపు పాలిటిక్స్ మరోవైపు సినిమాలతో బిజీగా ఉండాలని డిసైడ్ అయ్యాడు. ఇదివరకు రెండిటినీ బ్యాలన్స్ చేయడం కష్టమని భావించిన పవన్.. రెండేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉండి రాజకీయంగా బిజీ అయ్యాడు.

'అజ్ఞాతవాసి' సినిమా తర్వాత నా పూర్తి జీవితం ప్రజాసేవకే అని ప్రకటించి గత ఎన్నికల్లో క్రియాశీలకంగా వ్యవహరించే ప్రయత్నం చేశారు. అయితే పాలిటిక్స్ లో సరైన స్థానం దొరక్కపోవడంతో పవన్ ఆర్థికంగా బలపడాలని నిర్ణయించుకున్నాడు. రీ ఎంట్రీ ఇవ్వాలని నిర్ణయించుకోవడమే ఆలస్యం బ్యాక్ టూ బ్యాక్ సినిమాలకు కమిట్ అవుతున్నాడు. కెరీర్లో ఎప్పుడూ లేనంత స్పీడ్ గా ఐదు సినిమాలను లైన్లో పెట్టాడు. ఇప్పటికే 'వకీల్ సాబ్' చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. అలానే క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో చేస్తోన్న సినిమా షూటింగ్ త్వరలోనే తిరిగి ప్రారంభం కానుంది. హరీష్ శంకర్ తో ఓ సినిమా.. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో ఓ మూవీ చేయడానికి పవన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇటీవల బండ్ల గణేష్ నిర్మాణంలో కూడా ఓ ప్రాజెక్ట్ చేయడానికి పవన్ ఒప్పుకున్నాడు. సార్వత్రిక ఎన్నికల కంటే ముందే వీలైనన్ని ప్రాజెక్ట్స్ చేయాలని డిసైడైన పవన్ కళ్యాణ్.. చాలా ఆలోచించే ఈ సినిమాలు చేయడానికి ఒప్పుకున్నాడని తెలుస్తోంది. రాజకీయాల్లో ఎప్పుడు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో చెప్పలేం. అప్రమత్తంగా ఉండకపోతే ఎన్నికలలో ఏదొక విధంగా ప్రభావం పడుతుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని పవన్ కళ్యాణ్.. సినిమాల స్టోరీ కంటే నిర్మాతల విషయంలో బాగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. వీలైనంత వరకు తనతో సన్నిహితంగా ఉండే వారితో.. ముందు నుంచి తనతో ట్రావెల్ అవుతున్న వారితో మాత్రమే సినిమాలు చేయడానికి ఒప్పుకుంటున్నాడు. ఎందుకంటే రాజకీయాలలో ఉన్నపుడు పరిస్థితులను బట్టి షూటింగ్స్ క్యాన్సిల్ చేసుకోవాల్సి రావచ్చు. తనతో క్లోజ్ గా ఉండేవారితో అయితే ఆ విషయంలో ప్రాబ్లమ్ ఉండకపోవచ్చు. పవన్ ఇవన్నీ ఆలోచించుకునే ముందుగా తనతో సినిమా చేయడానికి పదేళ్ల నుంచి ట్రై చేస్తున్న దిల్ రాజుకు అవకాశం ఇచ్చాడు. అలానే క్రిష్ ప్రాజెక్ట్ ని నిర్మిస్తున్న సూర్య మూవీస్ ఏఎమ్ రత్నంతో పవన్ కు ఎన్నో ఏళ్ళ అనుబంధం ఉంది. హరీష్ శంకర్ – మైత్రీ మూవీస్ వారు పవన్ తో చాలా క్లోజ్ గా ఉంటారు. ఇక సురేందర్ రెడ్డి ప్రాజెక్ట్ ని నిర్మించనున్న రామ్ తాళ్లూరి పవన్ కళ్యాణ్ స్నేహితుడనే విషయం తెలిసిందే. పవర్ స్టార్ కి నేను ఫ్యాన్ ని కాదు భక్తుడిని అని చెప్పుకునే బండ్ల గణేష్ తో సినిమా అంగీకరించడానికి కూడా అతనితో ఉన్న సాన్నిహిత్యమే కారణం. ఇలా పవన్ తనకు సహకరించే నిర్మాతలతో వచ్చే ఎన్నికల కంటే ముందే వీలైనన్ని సినిమాలు పూర్తి చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్‌కు టాలీవుడ్ ప్రముఖుల విరాళాలు...!




ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రాణ నష్టం జరగడంతో పాటు వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వరద బాధితులకు తక్షణ సాయంగా తెలంగాణ ప్రభుత్వం రూ.550 కోట్లను ప్రకటించింది. అందరూ బాధితులను ఆదుకోవడానికి ముందుకు రావాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే వెంటనే స్పందించే టాలీవుడ్.. భారీ వర్షాలు వరదలతో నష్టపోయిన ప్రజలను ఆదుకోవడానికి మరోసారి ముందుకొచ్చింది. ముందుగా సీనియర్ హీరో అక్కినేని నాగార్జున స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.50 లక్షల విరాళాన్ని ప్రకటించి తన పెద్ద మనసు చాటుకున్నాడు. అలానే సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రభుత్వానికి అండగా ఉంటానంటూ వరద బాధితులకు సహాయార్థంగా రూ. 1 కోటి రూపాయలను ప్రకటించారు. మెగాస్టార్ చిరంజీవి తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్ కు కోటి రూపాయలను విరాళంగా ప్రకటించారు. క్లిష్ట సమయంలో ప్రతి ఒక్కరూ తమకు వీలైనంత సాయం చేయాలని పిలుపునిచ్చారు చిరు. జూనియర్ ఎన్టీఆర్ తన వంతు సాయంగా రూ.50 లక్షలు అందించటానికి ముందుకు వచ్చారు. విజయ్ దేవరకొండ 10 లక్షలు.. డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ 10 లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ రాధాకృష్ణ 10 లక్షలు.. స్టార్ డైరెక్టర్స్ అనిల్ రావిపూడి – హరీష్ శంకర్ చెరో 5 లక్షల రూపాయలను విరాళంగా అందించనున్నట్లు తెలిపారు. వీరితో పాటు మంచు లక్ష్మీ – అక్కినేని సమంత వరద బాధితులకు ఆహారాన్ని అందిస్తున్నారు. తెలంగాణా మంత్రి కేటీఆర్ ఆపత్కాల సమయంలో రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వానికి అండగా నిలిచి దాతలకు ట్విట్టర్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు.

# మెగాస్టార్ కోసం అప్పట్లోనే వినాయక్ 'సీఎం కథ'.. అది ఆగింది మాత్రం అందుకే!



2000 దశాబ్దంలో వీవీ వినాయక్ హవా మామూలుగా నడవలేదు. సినిమాల్లోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే అగ్ర హీరోలను డైరెక్ట్ చేసిన ఘనత వినాయక్ దే. మొదటి సినిమాతోనే ఇండస్ట్రీ రికార్డు కొట్టాడు. రెండో సినిమా దిల్ తో బ్లాక్ బస్టర్ ఇచ్చాడు. ఆ వెంటనే అగ్రహీరో బాలకృష్ణతో చెన్నకేశవ రెడ్డి సినిమా చేసే అవకాశం వచ్చింది. ఆ తర్వాత వినాయక్ కి ఏకంగా మెగాస్టార్ ని డైరెక్ట్ చేసే అవకాశం రావడం అది తెలుగు సినీ చరిత్రలోనే ఓ గొప్ప సినిమాగా మిగిలిపోవడం జరిగింది. ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసింది. ఇటీవల వినాయక్ ఠాగూర్ చిత్రానికి సంబంధించిన కొన్ని విశేషాలను వినాయక్ పంచుకున్నారు. అసలు వినాయక్ చిరంజీవితో ఠాగూర్ కంటే ముందే మరొకరితో సినిమా చేయాలని అనుకున్నారంటా. చిరంజీవి సీఎం అయితే ఎలా ఉంటుంది.. అనే కాన్సెప్ట్‌తో ఓ కథ కూడా రాసుకు న్నాడట. అయితే అంతలోనే రమ ణను రీమేక్ చేసే అవకాశం వినా యక్‌కి వచ్చింది. అంతకుముందు తాను చిరంజీవి కోసం రాసుకున్న కథలోని కొన్ని సన్నివేశాలు డైలాగు లను వినాయక్ ఠాగూర్ క్లైమాక్స్ లో వాడుకున్నారంట. ఠాగూర్ సినిమాలో క్లైమాక్స్ ఎంత ప్రత్యేకం గా నిలి చిందో అందరికీ తెలిసిందే. అలా వినాయక్ తన సీఎం కథని ఠాగూర్ కోసం కలిపేసుకున్నారు.

# హిందీ శాటిలైట్ కోసమేనా అల్లుడు గారి పాట్లు?




అల్లుడు శీనుగా తెలుగు ఆడియెన్ కి ఇంట్రడ్యూస్ అయ్యాడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. మెగా డైరెక్టర్ వివి వినాయక్ ఫక్తు కమర్షియల్ ఫార్ములాతో శీనుని పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంది. సినిమా కాస్ట్ ఫెయిల్యూర్ సంగతి అటుంచితే చాలా మంది నటవారసుల కంటే గ్రాండియర్ గా పరిచయం అయ్యాడన్న పేరొచ్చింది. అందుకేనేమో అల్లుడు ఒక బ్రాండ్ లా పాపులరైపోయింది. డెబ్యూ మూవీ తర్వాత ఆల్మోస్ట్ అరడజను పైగానే సినిమాలు చేసేసిన సాయి శ్రీనివాస్ ఇప్పుడు మరోసారి అల్లుడు అదుర్స్ అంటూ తనదైన బ్రాండ్ తోనే వస్తున్నాడు. ఈ మూవీ ప్రమోషన్ విషయంలో ఎక్కడా తగ్గడం లేదు. ఇటీవల శీను చాలా ఆదరాబాదరాగానే ఉన్నాడు. ఏమైపోయిందో తెలిదు కానీ రోజుకో స్టిల్‌తో అదుర్స్ అనిపించుకుంటున్నాడు అల్లుడు శీను. రాక్షసన్ రీమేక్ తో కాస్త కూస్తో ఓ మాదిరి పాస్ మార్కులు వేయించుకున్న శీను ఇప్పుడు మళ్లీ పాత పద్దతికి వచ్చేశాడు. మరో సారి మొదటి సినిమాని మించి కమర్షియల్ యాటిట్యూడ్ చూపించబోతున్నాడట శీను. అల్లుడు అదుర్స్ ఫుల్ కమర్షియల్ ఎంటర్ టైనర్ అని తెలిసింది. లవ్ కామెడీ యాక్షన్ ఇలా అన్ని అంశాల్ని మేళవించి విందు భోజనం అందిస్తా డట. ఇలా ఎందుకు? అంటే ఎవరి లెక్కలు వారికి ఉంటాయి కదా! హిందీ శాటిలైట్ కోసం అనుకుంటా ఈ ఫీట్లు అంటూ కామెంట్లు వినిపిస్తున్నాయి. హిందీ శాటిలైట్.. డబ్బింగ్ రైట్స్ విషయంలో గత రికార్డ్ దృష్ట్యా ఇప్పుడు మరింత జాగ్రత్తలు తీసుకుని తాజా మూవీని తెరకెక్కిస్తున్నారని సమాచారం.

# ఆ తెలుగమ్మాయి ఈసారైనా టాలీవుడ్‌లో పాగా పక్కానా!



ఐశ్వర్యా రాజేష్.. తమిళంలో మంచి స్టార్ డమ్ సాధించిన తెలుగమ్మాయి. కోలీవుడ్లో ఆమె ఎప్పుడూ బిజీ నటే. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని అక్కడ ఆమె మంచి నటిగా గుర్తింపు తెచ్చుకుంది. మంచి విజయాలు సాధించడంతో పాటు అవార్డులు కూడా కొల్లగొట్టింది. కానీ అందుకు ఆమె తమిళంలో లభిస్తున్న ప్రోత్సాహం తెలుగులో లభించడంలేదు. తెలుగులో చిన్న సినిమాల్లో మాత్రమే అవకాశాలు వస్తున్నాయి. ఇంతవరకు ఒక్క హిట్ కూడా దక్కలేదు. తమిళంలో ఆమె నటించిన లేడీ ఓరియెంటెడ్ మూవీ 'కనా' సూపర్ హిట్ కాగా దానిని రీమేక్ చిత్రాల దర్శకుడు భీమనేని శ్రీనివాసరావు తెలుగులో 'కౌసల్యా కృష్ణమూర్తి' పేరుతో రీమేక్ చేశారు. ఇక్కడ మాత్రం ఐశ్వర్య రాజేష్ కి ఆశించిన ఫలితం దక్కలేదు. సక్సెస్ లో ఉన్న విజయ్ దేవరకొండ తో 'వరల్డ్ ఫేమస్ లవర్'లో ఓ కీలక పాత్ర చేసినా ఆమె ఫేట్ మారలేదు. ఆమె పాత్రకు పేరొచ్చిన సినిమా మాత్రం విజయవంతం కాలేదు. తెలుగులో ఆమెకు సెకండ్ హీరోయిన్ చిన్న సినిమాల్లో మాత్రమే అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఐశ్వర్య తమిళంలో నటిస్తున్న కొత్త చిత్రాన్ని తెలుగులో కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నారు. ఆ సినిమా 'పేరు' భూమిక'. ఇది ఐశ్వర్యకు 25వ సినిమా సినిమా కావడం విశేషం. ఈ చిత్రానికి రతీంద్రన్ ప్రసాద్ దర్శకత్వం వహించగా తమిళ టాప్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్ దీనిని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ ఇటీవల విడుదల విడుదల చేయగా అది అందర్నీ ఆకట్టుకుంటోంది. దట్టమైన అడవిలో పచ్చని చెట్ల నుంచే పుట్టుకొచ్చిన రూపంతో ఐశ్వర్య రూపం ఆసక్తి కలిగిస్తోంది. తమిళంలో వరుస విజయాలతో దూసుకెళ్తూ లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేసే స్థాయికి చేరుకున్న ఐశ్వర్య రాజేష్ ఈ సినిమాతో అయినా తెలుగులో హిట్టు కొట్టి స్టార్డం సంపాదిస్తుందేమో చూడాలి.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com